అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము, 7.

శ్రీ చెలికాని లచ్చారావుగారు,
(సంపాదకులు.)

సారంగధరచరిత్రము.

కూచిమంచి తిమ్మకవిప్రణీతము.

శతకముల ప్రథమ సంపుటము

దీని వెల రు 2—8—0 మాత్రమే.

ఈ సంపుటము నందుఁ గల శతకముల పేర్లు.

1	కాళహస్తీశ్వరశతకము	(ధూర్జటికవి)	0—3—0
2	భాస్కరశతకము	(మారదవెంకయ్య)	0—3—0
3	సీతాపతిశతకము	(సాహేబురాణి రామనకవి)	0—3—0
4	శ్రీరామలింగేశ్వరశతకము	(అడిదము సూరకవి)	0—3—0
5	కుక్కుటేశ్వరశతకము	(కూచిమంచితిమ్మకవి)	0—3—0
6	దేవకీనందనశతకము	(వెన్నెలకంటి జన్నయ)	0—3—0
7	కవిచౌడప్పశతకము	(చౌడప్పకవి)	0—2—0
8	నృసింహశతకము	(శేషప్పకవి)	0—3—0
9	ఇందుశతకము	(పుసులూరి సోమరాజామాత్యకవి)	0—4—0
10	నమశ్శివాయశతకము	(చామర్తి శేషగిరికవి)	0—1—0
11	మహిజామనోహరశతకము	(రేమల్లె రామదాసు)	0—2—0
12	వరాహలక్ష్మినరసింహశతకము	(గోగులపాటి కూర్మదాసు)	3—0
13	దాశరథీశతకము	(కంచెర్ల గోపకవి)	0—2—0
14	జగన్నాయకశతకము	(వరాహగిరి కొండాప్రెగ్గడామాత్యుఁడు)	0—2—0
15	ప్రసన్నరాఘవశతకము	(నరసింహకవి)	0—2—0
16	లావణ్యశతకము	(పోలిపెద్ది వేంకటరాయకవి)	0—2—0
17	నారాయణశతకము	(బమ్మెర పోతరాజు)	0—3—0
18	ఆంజనేయశతకము	(చల్లాకోటయ్యకవి)	0—3—0
19	ప్రసన్నాంజనేయశతకము	(చిత్తూరిపరకవి నారసింహుఁడు)	0—4—0
20	సచ్చిదానందరామశతకము	(మండలేముల వెంకయార్యుఁడు)	0—1—0

వలయువారు:—కార్యదర్శి.
చిత్రాడ;
పీఠాపురంపోస్టు, గోదావరిజిల్లా.

సారంగధరచరిత్రము.

ఇయ్యది

కూచిమంచి తిమ్మకవివర్యునిచే

రచియింపఁబడి

శ్రీ చెలికాని లచ్చారావుగారిచే

సంపాదింపఁబడినది.

చిత్రాడ:

శ్రీ రామవిలాసముద్రాక్షరశాల నృుద్రితము.

1921.

చందాదారులకు రు. 0—8—0] [ఇతరులకు రు. 0—12—0.

ఆ చేమకూర అప్పన్న గ్రంథము ననుసరించి వ్రాసితిననెను. ఈ యప్పన వేంకటకవికి మారుపేరో, లేక యతఁడు మఱియొక సారంగధరచరిత్రము వ్రాసెనో పరిశీలింపవలసి యున్నది.

(3) రెండవ ద్విపద పరశురామకృతము కావలెను. గ్రంథము సరిగ లేదు. ద్విపదకావ్యకర్తల కాలము సరిగ దెలియదు. మూఁడవ రెండవ ద్విపద లొకటియా రెండా విచార్యము.

ఈతిమ్మకవి ఆరువేల నియోగిబ్రాహ్మణుఁడు. కౌండిన్యగోత్రుఁడు. బయ్యనామాత్యుని ప్రపౌత్రుఁడు, తిమ్మయ్య పౌత్రుఁడు, గంగనమంత్రి పుత్రుఁడు. తల్లి లక్ష్మమ్మ. సింగన్న, జగ్గన్న, సూరన్నాదు లీతని సహోదరులు. ఈతఁడు గోదావరిమండలములో పీఠికాపురసంస్థానమునం దుండు కందరాడగ్రామ కరణము. ఈతని కాలములో నాంగ్లేయులకును ఫరాసులకును తఱచు యుద్ధములు జరుగుచుండుటయు, నా గ్రామసమీపమునుండియే సేనలు తఱచు రాకపోకలు జరుగుచుండుటచేతను, వారలకు మార్గసౌకర్యాదులు చేయుటయు నా సేనలు దాడులకు వెఱచియు యీతఁడా గ్రామమును వదలి చంద్రంపాలెము వాసస్థలముగా నేర్పఱచుకొనియున్నట్లు నిప్పటికిని చంద్రంపాలెములోనున్న నాతని వంశజులు చెప్పుచున్నారు. మున్ను కవియున్న కందరాడవద్ద నివేశనస్థలము పాడుదిబ్బగా చూపఁబడుచున్నది. ఈ గ్రామము పెద్దాపుర పీఠికాపుర మార్గమున ఫకీర్దిబపాలెమువద్ద చూడనగును. "ఈయన గ్రంథంబులు చేయనారంభించిన కాలమునందు పీఠికాపురసంస్థానమున రావు మాధవరాయన్నృపతి ప్రభువుగానుండెను." అని రావుబహద్దరు కం॥ వీ॥ పంతులుగారు వ్రాసియుండిరి. ఈయన యభిప్రాయప్రకార మన్నదమ్ములైన మాధవరావు, నీలాద్రిరావులలో నీమాధవరావుని ప్రభువుగాఁ దలంచియుండిరి. ఇందులకు రుక్మిణీపరిణయ, రసికజనమనోభిరామాదులనుండి యుదాహరణములు చూపిరి. ఈయన వారి నప్పటిప్రభువులుగా భ్రమపడి చూపియుండిరి. ఈయనకాలమునాఁటి పెదమాధవరావు మాత్రమే పట్టప్రభువై యుండెను. ఈయన చూపిన చినమాధవరావుమాత్రము ప్రభువుకాడు. కవి యించుమించుగా డెబ్బదిసంవత్సరములు జీవించియున్నట్లును 1757 సం॥లో మృతినొందినట్లును కం॥ వీ॥ గారు చెప్పుచున్నారు.| అప్పటికి మాధవరావుగారును నీలాద్రిరావుగారును వీరుభయులును రాజులు కారు. ఈతనికి 'కవిసార్వభౌమ' బిరుదు నొసంగినయాతఁడు పెదమాధవరావుగారే యైయుండు. ఈతఁడే వక్కలంక వీరభద్రకవికడ్డ వాసవదత్తా పరిణయంబుఁ గృతినొందెను. ఈకవులిరువురు సమకాలికులైట్లును దేఁదులూరి లింగనారాధ్యుని శిష్యులైనట్లును చరిత్రాత్మకంబు.

మఱియు నీకవి కం॥ వీ॥ గారి కవులచరిత్రము ప్రకారము 1687 నుండి 1757 సం॥ వరకు నున్నట్లు సూచింపఁబడినది. ఈకాలములో రాజ్యపాలనకువచ్చినవారు పెదమాధవరావు, నరసింగరావు, వేంకట్రావు, జనార్దనరావు, వేంకటకృష్ణారావుగారు యుండినట్లు నీకవియనంతరము చిన్నమాధవరావు పాలకులైయుండినట్లు పీఠికాపురసంస్థానచరిత్ర చెప్పుచున్నది. మఱి పెద్దాపురసంస్థానచరిత్రయందుఁగూడ వీరు క్రీ॥ శ॥ 1759 వఱకు పరిపాలించినట్లును మహమ్మదీయులనుండి 1755 వరకు పరిపాలించునట్లును 1750 వఱకును వీరికి కొన్ని శాసనములు పుట్టినట్లును చెప్పఁబడుచున్నది. కనుక నీలాద్రి మాధవరావులు ప్రభువులుగాఁ గవి చెప్పినప్పటికిని కవి పట్టప్రభువులని యుద్దేశము కాదు. కవియే సారంగధరచరిత్రము నందు నీలాద్రి మాధవరాయలఁ బేర్కొనక "రావు వేంకటకృష్ణరాయవిశ్వంభరారావల..." యని కోరుకొని యున్నాఁడు. కం॥ వీ॥ గారు యీసారంగధరచరిత్రను జూడలేదని వ్రాసికొని యున్నారు. పిఠాపురసంస్థానచరిత్రను చూడ నందున నట్లు వ్రాసియుందురు. అప్పుడు సాధారణముగా పెద్దకుమారుఁడు ప్రభువై రాజ్యమేలుచున్నప్పటికి నాయన సోదరులుకూడ రాజులుగానే గణింపఁబడుచుండిరి. ఇట్లే బొబ్బిలిసంస్థానంబున ప్రభువుగాని శ్రీ రాజా జనార్దన రంగారాయణింగారు తమరు ప్రభువుగా మిత్రవిందాపరిణయమున వ్రాసికొనినారు. బొబ్బిలిసంస్థానచరిత్రమునం దీయన ప్రభువుగాఁ గానఁబడమిం జేసి సంశయనివారణార్థమై బొబ్బిలి మహారాజావారికి యుత్తరం బొందు వ్రాసియుంటి. అందుపై శ్రీమహారాజావారు "ప్రభువుల యన్నదమ్ములందఱు పూర్వకాలమున ప్రభువులుగానే గౌరవింపఁబడుచుండిరి." అని (26-11-1920) జవాబు వ్రాయించిరి గాన కవి నీలాద్రి మాధవరావులు పట్టరాజులు కానప్పటికి నాచారములనుబట్టి ప్రభువులుగా లిఖించియుండు. ఈకవికాలములోనే 5 గురు ప్రభువులు పరిపాలకులైరి. ఈప్రభువులు 80 సంవత్సరములలోనే పరిపాలించి రాజ్యపాలనంబులొనర్చి కీర్తిశేషులైరి.

వీర లింత యచిరకాలంబులోనే మరణించుట ప్రజలు దురదృష్టవంతులు. అచ్చ తెలుఁగున నిరోష్ఠ్యనియమమునకు దారితీసినవారిలో నీకవియే ప్రథముఁడు. లక్షణసారసంగ్రహమునఁ బూర్వలక్షణగ్రంథంబులో లేని నూతనవిషయంబును జేర్చి వ్రాసియున్నాఁడు. ఈసారంగధరచరిత్రమును శంకరునకు కృతియిచ్చెను. ఇందుఁ జిత్రాంగిని వేశ్యగా వ్యక్తీకరించియున్నాఁడు. ఈగ్రంథమందలి కథ శృంగారాదుల యనుప్రవేశము గలిగి కరుణారసప్రధానమై రమ్యతరమై హృదయాకర్షకంబై యొప్పుచున్నది. ఈకవి కవిత్వము మిగుల రసవంతంబనుటకు సుప్రసిద్ధుండగు వీనుఁగు లక్ష్మణకవి

"హాటకగర్భవధూటీ । లాటనచలితాంఘ్రినూపు • రారావ శ్రీ
పాటచ్చరములు తేనియ । తేటలు మా కూచిమంచి • తిమ్మయ పాటల్."

అని శ్లాఘించినట్లును, ప్రసిద్ధంబు. మఱియు జాహ్నవీమాహాత్మ్యంబునందు

గీ. వర్తమానకవీశ్వర ♦ వరుని గూర్చి, మంచి తిమ్మకవీంద్రుని ♦ మదిఁ దలంతు''

అని గౌరవంబుగఁ జేర్కొనియుండె. ''బహుళగ్రంథములను రచియించిన వాఁడు ఇన్నిగ్రంథములను సలక్షణమైన మృదుమధురపాకమున రచియించినకవి యాధునికులలో మఱియెవ్వఁడును లేఁడు.'' అని రా॥ కం॥ వీ॥ గారు వ్రాసియుండిరి. స్త్రీవర్ణనాదుల రసవంతముగా వర్ణించిన రసికజనమనోభిరామమును రచియించిన కొంతకాలమునకు కవి రాజమార్గమునఁ బోవుచుండఁగా నాగ్రంథమును చదివి యందలి రసికత్వంబున కానందించిన వేశ్య యీతని మెచ్చి వలచి కౌఁగిలించికొనినట్లును, అంత నీతఁడు పెడమొగంబువైచి విదలించుకొని పోవుచుండ, అందుపైన నామె 'నీ కట్లు చెల్లునా' యని

చ. ''చతురులలోన నెంతయును ♦ జాణవటంచును నేను గౌఁగలిం
చితి నిటు మారుమోమిడఁగఁ ♦ జెల్లునె యో రసికాగ్రగణ్య''

అని యాశుకవిత్వమున నడుగగా, తిరుగ నాతఁడు

''య ! ద్భుతమగునట్టి బంగరపు ♦ బొంగరపుం గవఁబోలు నీకుచ
ద్వితయము త్రొమ్మునాటి యల ♦ వీపున దూఱెనటంచుఁ జూచితిన్.''

అని పద్యముపూరించి జనెనని కథ యొకటి వ్యాప్తిచియున్నది. ఏది యెట్లున్నను దీనినిబట్టి యీతనికవిత్వము రసవంతంబనియు తేలుచున్నది. గ్రంథవిస్తరభీతిచే నీతనిచరిత్ర యింతటితో క్లుప్తంబుగా ముగించితి.

ఈసారంగధరచరిత్రమును రాయవరము కూచిమంచి చిట్టెన్నగారినుండి యొకప్రతియు, కరప చాగంటి సుబ్బారాయుడుగారినుండి యొకప్రతియు, తణుకుతాలూకా కావలిగ్రామమునుండి యొకప్రతియు సంపాదించితిమి. చెదలుపట్టి పోయినపదంబుల పూరించక కుండలీకరణములలో నుంచి ముద్రించితిమి. కరప శరణంగారి మిద్దెపై పెండలపుదుంపలగంపలమధ్యలో వెదకగా చెదలుపట్టిన చివరాశ్వాసంబులతో గూడిన ప్రతి దొరికినది. ఏనుగు లక్ష్మణకవి నాశవృక్షంబును అచ్చటనే దొరికినది. ఈగ్రంథములను లోభులై మూలను ముక్కిపెట్టి పారవేసి పాపమున కొడిగట్టుకొను మూఢులవలెఁ గాక స్వార్థత్యాగబుద్ధితో మాకొసంగిన యీ పై మహనీయులకు మా కృతజ్ఞతావందనము లర్పించుచున్నారము.

ఇట్లు, సంపాదకుఁడు,

చిత్రాడ,
4—10—21.

చెలికాని లచ్చారావు.

శ్రీరస్తు.

సారంగధరచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శ్రీకరగుణసార చిరశుభాకార, నాకధునీజూట నవసుకుమార
శరనిధితూణీర చంద్రకోటీర, పరిచితామర వారభంజితమార
ద్విరదదైత్యవిదార దీనమందార, గిరితనూజాధార, కృత్తినిశార
ధృతకురంగకిశోర త్రిపురసంహార, తతగరళాహార దండితక్రూర
మునిమనోబ్జవిహార ముదితకుబేర, ఘనభోగికేయూర కలితాస్థిహార
విజితశాత్రవవీర వేదమంజీర, రజతశైలాగార రమ్యప్రచార
జగదవనాధార సదమలాచార, నిగమాంతసంచార నిశితకుఠార
భువనైకశృంగార పుణ్యవిచార, వివిధసంగరశూర వృజినాపహార
మృదుతరవ్యాహార మృత్యువిదూర, విదితకృపాపూర విశ్వవికార
వినిభృతాఖిలభార విలసత్ప్రకార, వినయవిద్యాంకూర వీరావతార
హీరతారపటీర హిమఘనసార, శారదాంబుదహార చారుశరీర
చిరయశోలంకార సింధుగభీర, గురుతరగోదార కుక్కుటలింగధీర
యని యిష్టదేవతాప్రార్థనఁ జేసి, ఘనులఁ బురాతనకవుల భజించి
వనరుహాసనురాణి వాణినిఁ గొలిచి, తనర నేనిక మోముదైవంబు నెంచి
యలఘుతేజోనిధి యగు దెందులూరి, కులు లింగనారాధ్యగురుని నుతించి
తలఁపున సారంగధరచరిత్రంబు, తెలుఁగున ద్విపదగాఁ దివిరియొనర్పఁ
బూని యే నిక్కావ్యమున కెవ్వఁ డధిపుఁ, డౌనకో యని మది నరయుచున్నంత.
శ్రీనగజాసమంచితకుచాలిప్త, మానితసారంగమదఘనసార
సాంకవాగరుగంధసారకాశ్మీర, పంకసంకలితశుంభద్భుజాంతరుఁడు
దినకరశతకోటిదేదీప్యమాన, ఘనఘణామణిమయూఖభ్రాజమాన
పవమానభుక్కులపరివృఢోద్గ్రాస, వివిధవిభూషణాభ్యతిలసన్మూర్తి
యశ్రాంతముకుటీకృతామృతాంశువవి, భాశ్రేణికా ప్రతిపదసముల్లసిత
పటుజటాజూటాగ్రభాగభాగీరథి, తటినీజలాంతరోత్పలకైరవుండు

కుంద చందన హార గోక్షీర హీర, మందార సురసరిన్మల్లీతుషార
కాకోదరాధీశ కాశ కైలాస, రాకేందునీకాశ రమ్యవిగ్రహుఁడు
డమరు త్రిశూల ఖడ్గ కపాల పరశు, కమల ఖట్వాంగ రంగత్కరాంబుజుఁడు
పాకజిన్మణివిభాభాసురాభీల, కాకోలరుగ్జాల కలితకంధరుఁడు
దుర్మద వేదండ దోషాచరేంద్ర, చర్మకౌశేయ కాంచత్కటీరుండు
ప్రసవబాణాసన ప్రవిమలగాత్ర, భసితాంగరాగవిభావిభాసితుఁడు
సదమలదరహాస చంద్రికోల్లసిత, వదనామృతాంశుబింబ ప్రభాన్వితుఁడు
సముదగ్రకైలాస శైలోపమాన, రమణీయ భద్రోక్షరాజవాహనుఁడు
నందీశగుహ గజాననముఖ ప్రమథ, బృంద బృందారకబృంద సేవితుఁడు
భక్తరక్షణకళా పారాయణుండు, భక్తిముక్తిప్రదాద్భుతచరిత్రుండు
వరదుఁడు రజతపర్వతనికేతనుఁడు, కరుణాపయోధి శంకరుఁ డొకనాఁడు
గురుతర కౌండిన్యగోత్ర పావనుని, వరకూచిమంచి సద్వంశసంభవుని
గంగనమంత్రిశేఖరునకు నుత్త, మాంగన యగు అచ్చమాంబకు సుతుని
శివపదాంభోజాత సేవానిరూఢ, కవితామహారాజ్య ఘనధురంధరుని
సకలలక్షణలక్ష్యసాహిత్యవిదుని, సకలంక గానవిద్యావిశారదుని
రావు వేంకటకృష్ణరాయ విశ్వంభ, రావర పరిగుప్త రాజమహేంద్ర
వరదేశభాగభాస్వద్దివ్య పీఠ, పురమహారాజ్య విభూషాయమాన
పావన కందాద్రిపట్టణాధిపుని, శైవకళారహస్యజ్ఞాననిధిని
ఘనులు మెచ్చఁగ ననేక ప్రబంధంబు, లొనరించి విఖ్యాతినొందిన ఘనుని
తిమ్మసత్కవినామధేయుని నన్ను, నెమ్మది గృపఁజూచి నీవొనరింపఁ
దలఁచిన సారంగధరచరిత్రంబు, వలనుగాఁ గృతిసేయవలయు మాకనుచుఁ
గలలోన బొడకట్టి కడలేని శ్రీమ, గులుక నానతియొసంగుటయు నయ్యఖిల
భువనైకనాయకుఁ బొడలెడు వేడ్క, నవిరళగతిఁ గృతికధిపతిఁ జేసి
నవ్యవైఖరిఁ జేనొనర్చు నీభవ్య, కావ్యంబునకుఁ గథాక్రమ మెట్టిదనిన.
అవనిపై భోగమోక్షాకరం బగుచు, దివిజేంద్రనగరి నెంతే నగఁజాలి
కొత్తపంబులడంబు కోటలలంబు, కత్తలానులకొప్పు గజములయొప్పు
కేతనంబులసంచు గేములమించు, నాతిమిన్నలసొంపు నగరులతీరు
పసిఁడిమేడలచెల్వు పరిఘలనల్వు, కుసుమవాటులసొంపు కొలఁకులపెంపు
చప్పరంబులవిస్న జగిలెలయొప్పు, కిస్సరంబులతావి గాణాలఠీవి
యూపదంబులపెమ్మి యనుఁగులకొమ్మ, గోపురంబులయంగు గోడలరంగు

పుడమివేల్పుల పెల్లు బోజగులతుర్రిల్లు, పడకటిల్లహారంగు పనుల మెఱుంగు
రాచమొత్తముకెక్కు రాణువయుక్కు, గోచయంబులదిండు కోమట్లమెండు
రంగవల్లులగచ్చు రసికుల హెచ్చు, రంగస్థలులపట్టు రచ్చలమట్టు
మణికదంబముకల్మి మాన్యులబల్మి, గణికలపోడి తెంకలనెగవాడి
వనములసొంపు దేవళములమంపు, పెనువజీరులనేటు ప్రెగడలనీటు
కాపుగేస్తులబోజు గడితలతేజు, ధూపవాసనమేలు తోడవులవీలు
గలిగి లోకాతీతగరిమఁ జెన్నొందె, తిలకింప గౌతమీతీరదేశమున.
సేతుకాశీముఖక్షేత్రంబు లట్లు, భూతలఖ్యాతిచేఁ బొదలుచుఁ గోటి
లింగతీర్థస్నానలీలలఁ బొంపె, సంగి మార్కండేయ శంభుసదాజ్ఞ
పూజావిధప్రాప్తి పొసఁగ నెసంగు, రాజమహేంద్రవరం బనువీడు.
ఆవీడు పాలించు ననయంబు వేల్పు, టావీడితనికంచు నర్తులు వొగడ
రూపనిర్జితపుష్పగోపుఁ డశేష, భూపసభాఖ్యాత పుణ్యకీర్తనుఁడు
రాజశేఖర పాదరాజీవయుగళ, పూజావిధాంబ్లు భూరివైభవుఁడు
నిరతమహోద్దండ నిజభుజదండ, పరిచితకోదండ పరిముక్తచండ
కాండవినిర్జితోత్కటపరిపంథి, మండలేశ్వరచమూమండలోన్మథుఁడు
ధైర్యపరాభూత తపనీయశిఖరి, శౌర్యగంభీరతా చాతుర్యశాలి
మాననీయుఁడు సదా మధురభాషణుఁడు, దీనదరిద్రతాతిమిర భాస్కరుఁడు
వివిధసంగరకళావిదుఁడు సమస్త, కవిజనచాతకోత్కరఘనాఘనుఁడు
నలహరిశ్చంద్రాది నానానరేంద్ర, తులిత మహాదాన దోర్బలాన్వితుఁడు
సకల వసుంధరాజన నవోద్యాన, నికరవసంతుఁడు న్నిద్రతేజుండు
దరశరశరదభ్రతారాసితాభ్ర, హరహారహీరనీహారాభయశుఁడు
వరపాండవాన్వయవర్ధనుం డమల, తరమూర్తి విష్ణువర్ధనసమాహ్వయుఁడు
రాజరాజ నిలింపరాజవైభవుఁడు, రాజరాజనరేంద్రరాజన్యవరుఁడు
అతనిపట్టపురాణి యలికులవేణి, పతిహితశుభవాణి పరమకల్యాణి
వితరణగుణ మహావిద్యామతల్లి, సతతయాచకబంధు జనకల్పవల్లి
పాలితాఖిలభూసుపర్వకుటుంబ, శైలజా చరణాంబుజద్వయాలంబ
సదమల కారుణ్యసహితాంతరంగ, విదితయశోజగ ద్వినుతసత్సంగ
పావనతాగంగ భాగ్యపౌలోమి, కేవల సౌభాగ్య గిరివరపుత్రి
వరరూపరతి సారవాక్యవాగ్రమణి, నిరుపమసామ్రాజ్యనీరధితనయ
వితతక్షమాగుణ విపులావధూటి, యతిసాధ్వి రత్నాంగి యలరొందుచుండు

వారితనయుఁ డనివారితనయుఁడు, సారసహిత విభాసాహస హితుఁడు
ప్రత్యర్థి దానశుంభద్రవిణుండు, ప్రత్యర్థిదానశుంభద్రవీణుఁడు
గానలోలుఁడు దయాకలితమానసుఁడు, మానవతీనవ మకరకేతనుఁడు
కదనభీకరుఁడు శృంగారవారాశి, విదితచతుష్షష్టి విద్యావిదుండు
ధారుణీతలధురంధరతాభిగుప్త, సారంగధరుఁడు రాజకాంతివిజిత
సారంగధరుఁడు పూజావిధోల్లసిత, సారంగధరుఁ డైన సారంగధరుఁడు.
ఆరాచపట్టిసోయగము దైవాఱ మేరమీఱిన వేడ్కమెయి నొకనాఁడు
జనకుండు వేటకుఁ జనియున్నవేళఁ, దనతోడి రాజనందనులును దాను
పావురంబులఁబట్టి పందెంబు లైన, తారాపథమునకు దమి నెగసినవ
రాజసూనుని పావురము వారి నెల్ల, రాజసంబున మీఱి రయము దీపింప
రెక్కలల్లార్చి తూరికడంక మెఱయ, దక్కక రెక్కలదాకి నెగసి
పేరెముల్ వారుచుఁ బెక్కుచందములఁ, గేరుచు సుడిగొని కేళ్లుదాటుచును
చూడఁజూడఁగఁ దద్దసూక్ష్మరూపమున, నోడక గాడ్పున కుద్దియై పఱచి
అమరాపగాసైకతాగ్రభాగములఁ, గొమరారు రాయంచకొదమ యనంగ
గగనకేశుని శిరోగ్రం బెక్కజాగు, తొగలసంగడికాని కూనియ యనంగ
ననిమిషద్విరదంబు హస్తంబులోనఁ, బొనరారు నెలిదమ్మిపూమొగ్గ యనఁగఁ
దనకులస్వామియై దనరెడువరుణుఁ, గొనబారుతమిఁ గనుంగొన బారుకరణి
మినుకుమినుక్కుమటంచు మిగుల దవ్వేగి, కనఁబడరాకున్న గలఁగి యుండఱును
తలలెత్తిజూచుచుఁ దత్తరింపుచును, గిలకిలనవ్వుచుఁ గేకలిడుచును
చప్పట్లు జఱచుచు సద్దుసేయుచును, రెప్పలు వ్రేయక రేసిచూచుచును
కలరవంబదె పోయెఁగదయంచు వేడు, కలరవంబోసంగు సంగడికాండ్రఁజూచి
చిరునవ్వు మోమునఁ జిగురొత్త దాని, మఱలింతునని రాకొమరుఁడు వైళంబ
పెంపుపెట్టినదెచ్చి పెడగరుల్ పట్టి, వింటికెత్తుచుఁ గేకవేసి పిల్చుటయు
బిరబిర నజ్జగబిరుదుపావురము, మఱలివచ్చుచునుండె మఱి యంతలోన
ధాత్రీశ్వరుని భోగతరుణియై దనరు, చిత్రాంగి మేలిపసిండి సోయగపు
మేడపైఁ గ్రీడల మెలఁగుచునుండి, యీడుమీఱిన యాఖగేంద్రోత్తమంబుఁ
గనుఁగొని ముద్దుజిల్కనుగొని చేత, నునిచి దానికిఁజూపి యొయ్యనఁ బిలచె
పిలిచిన నదితన పెంటిగాఁదలఁచి, చెలగి పాఱువచ్చి చిలుకపై వ్రాలె
వ్రాలిన మెల్లన వ్రాల్గొటి దానిఁ, గేలఁగీలించి కోర్కులు వెల్లివిరియ
మేడ దిగ్గనడిగ్గి మితిమొకరాని, వేడుక నడిగొపువెంఁడుబుఁ దాను

కడువింతహొయలఁ జొక్కటమై వెలుంగు, పడకటింటికి దొట్రిపడక యేతెంచి
పాన్పంబు నొకచోట పదిలంబు చేసి, పవ్వడుఁగొంకక పండిపో మిగులఁ
జక్కనివాఁడైన సారంగధరుఁడు, చిక్కెఁబో నేడు నాచేతనటంచు
విక్కుచుఁ జొక్కుచు విఱ్ఱవీగుచును మిక్కిలి తమకంబు మేకొనఁ గ్రొత్త
సింగారమూని కెంజివురువిల్కాని, బంగరుబొమ్మనా భాసిలుచుండె.
అంతరాకొమరుఁ డట్లాపుల్లు జనుట, కెంతయువగచి చేయంది నెమ్మొగము
వెలవెలఁబార నిశ్వాసపడి దెసలు. గలయవీక్షింపుచుఁ గళవళమొదవ,
మొనసి నాబంగరుముద్దుపావురము, నెనలేనికడఁక నేడేల చేవదలి
యనిచితి ననిచిన నదియెల్ల దప్పు. చనెఁ జనుఁగాకేమి సయ్యన మఱలి
చేతికిరాక యాచిత్రాంగిమేడ, కాతతగతి నేఁటి కట తేలిపోయె
పోయిన మఱల గొబ్బున దానిదెచ్చి, యీమొదమున్నవా రెవ్వరు గలరు
పెంపుఁబెంచిన నేఁబెట్టు బోవుటను, నేమి సేయుదు కర్జ మెయ్యది యింక
చెల్లఁబో కటకటా శివుఁ డిపుడిట్టి, కల్లతంబేల డెందమునకుఁ గూర్చె
నయమెన్న రాచలోనగరున కొఱపు, భయమూర కేకిని బనుపఁబోసంగు
కావున నేనె యక్కలికిఁ బ్రార్థించి, వేవేగఁ గొనితెత్తు విహగోత్తమంబు
నని చనఁదలంచు నదను సుమంతుఁ, డను మంత్రినందనుం డైనసుబుద్ధి
యారాచపట్టికి నడ్డంబుమూరి, కూరిమి మెరయఁ గన్గొని యిట్టు లనియె.
కటకట నృపపుత్రి కర్జం బెఱుంగ, కిటువలెఁ బోవనూహించుట దగనె
మిగులమన్ననఁ జేసి మీరు పెంచుటను, తగిలి మేల్పనిఁ గూర్ప ధర్మంబు మాకు
రాజుగారలేనిచో రాచనగళ్ల, నోజమాలి చరింప నుచితంబె నకు
దొరసాను లెపుడుఁ బోదురె యువజనులు, నరనాథపట్టి మున్నెరికలు మాను
చక్కఁదనంబున జాణతనంబు, నెక్కువతీవియు నెలజవ్వనంబు
గలిగిన జగవన్నె కాఁడవు నీవు, దలఁప నమ్ముద్దుకెందలిరుఁబోఁడియును
చక్కఁదనంబును జాణతనంబు, నెక్కువ తీపియు నెలజవ్వనంబుఁ
గలిగిన దొంటిమై గనుఁగొన్నవేళ, తలఁపు లెట్లుండునో తర్కింపఁబోల
దేకాంతవేళల నేకాంత మైన, భూకాంత చక్కనిపురుషుఁ డబ్బినను
పడరాని వెతలచే పైఁబడుఁగాక, విడువనేర్చునె నట్టివేటిఁడి యగుచు
విరిబోండ్లడెందముల్ వివరించి తెలియ, హరిహరాదులకు శక్యముగాదనుచు సుమ్ము
ధనముఁ జూచిన వధూననము గన్గొన్న, మనసు వాఁడదె యెట్టిమానుల కైన
నలపరాశరకౌశికాదులు చెలుల, వలఁజిక్కిరఁగ నెంతవారలు నరులు

వలపు వచ్చిన వానిపాసలు నున్న, దలఁపు నమ్మికె యిల్లు తాల్మి హంళిక్కి-
కోపమెక్కువ దయాగుణముకొ అంత, చాపల్యమధికంబు సత్యంబు తీలు
పలుమరు తలఁగుట్టి బాసఁజేసినను, తలిరుఁబోఁడుల నమ్మఁదగదు కుమార
జోటుల వేశ్యవాల్ చూపుజూపులకు, బోటికూటువలయబుధపురూపులకు
సుదతుల జిలిబిలి సొలపుఁబాటలకు, సుదతుల సుంపెంపుగద్దుమాటలకు
ననబోండ్ల చిన్నారినగవు జిన్నెలకు, వనితల క్రొత్త జవ్వనపు వన్నెలకు
నింతుల గుబ్బపాలిండ్ల సొగసులకు, దంతిగామినుల నిద్దపుఁగావులకు
మెలఁతల గడితంపు మెఱుఁగుఁగొప్పులకు, నెలఁతల నాడెంపు వింతయొప్పులకు
రమణీమణుల నిగారంపు జెక్కులకు, కమలలోచనల యక్కజపు టెక్కులకు
పడఁతుల మోముదామరల తేటలకు, పడఁతిమిన్నల వేడబంపుటాటలకు
వలవనుండుము గా దేవతలైన నహహా, కలికి పైఁబడి తద్ద గారగించు నిన్ను
గాకున్న నెన్నైన కల్లలు గూర్చి, కాపు జేయును రాజుగారితోఁ జెప్పి
యెఱిఁగి మెలంగకే లైన్నఁడు లేని, కరటితనంబేల కాంచెదవయ్య
నీవు నెమ్మనితో నిలిచితివేని, పావురాయలు లక్షపదివేలు గలవు
తలయున్న మణిమయోన్నత్తి కిరీటములు, గల వెన్నియైన నిక్కంబు లగుటఁ
బోవవల్వదటంచు బోధవినఁ గిరిసి, భూవరసుతుఁ డాసుబుద్ధి కిట్లనియె.
అవునవు మేలు మేలహహా నీబుద్ధి, వివరించిచూచిన వింతలై తోచె
నగమకలేక నెయ్యగుర మాతోడఁ, బెరుఁగుచుండుటఁ జేసి భీతివోవిడిచి
వీనుల కింపైన వినిపింపుగాని, కానిమాటలు బల్కఁగాఁ జాగితివుడు
నీతిమార్గములెల్ల నేర్తునటంచుఁ, బాతకంబులు బల్కఁ బాడియే నీకు
కొంక కెందును దల్లికొడుకుల సందు, అంకులుగట్టు బల్రాగలు గలరె
యనయమాతల్లి రత్నాంగి యొక్క తెయు, నుతపుణ్య చిత్రాంగి యొక తెయె తెలియ
పాయఁడవగుట నాపక నెరపేవె, తూర్పుచూడెద విట్లు దోసంబు గాదె
పరమపతివ్రతాభరణ మత్తరుణి, పరుని నెవ్విధమునఁ బైకొనఁగోరు
కోరెఁబో నన్నుఁ దనకొడుకని చూడ, నేరీతిఁ గవయుట కిచ్చలోఁ దలఁచు
తలఁచినఁ బరవనితాసహోదరత, నెనయునే నప్పని కెట్టు లియ్యకొందు
కొనకున్న సతి పట్టి కొండెంబు లేల, జనవల్లభునకు కొంచక చెప్పఁజూచు
చూచిన నమ్మహీశుఁడు కల్ల నిజము, లేచందమున నిర్ణయింపక నుండు
నుండిన మది దనయుండని యనక, దండగంబూని యేతోవ దండించు
దండించుగాకేమి దైవయోగంబె, టుండిన దొలఁగఁజేయుట కేరితరము

తెరవుగాదింకని దబ్బరల్ మాను, మరుదండ నిటకెత్తు నవ్విహంగంబు
ప్రాణపదంబైన పసిఁడి సర్పంబు, నేనేమిటికిఁ దేక నిపుడూరకుందు
నని మానకెత్తెంచు నక్కుమారకునిఁ, గని మంత్రిసూనుండు క్రమ్మఱఁ బలికె
వినుము కుమార నావిన్నపం బిపుడు, నెనరువో నాడక నీకు హితంబె
చెప్పెదఁగాని వంచించుట గాదు, తప్పదు నామాట తథ్యంబు సుమ్ము
నలువ లోకములోని నలుసెల్లఁ గూర్చి, చెలువార నమ్ముద్దుచెలువ నొనర్చె
దానిజగారంగు దానిహోరంగు, దానికన్నులతీరు దానికౌన్సొంపు
దానిక్రొమ్ముడివిప్పు దానిమెయియొప్పు, దానిగుబ్బలహెచ్చు దానివేల్పచ్చు
దానిచెక్కులటెక్కు దానిబల్విక్కు, దానిమోముమెఱుంగు దానిచెఱంగు
నరసురగరుడకిన్నరయక్షభుజంగి, హరిమధ్యలకునైన నబ్బదుసుమ్ము
కడలేనియొఱపు నిల్కడఁగన్నమెఱపు, పడఁతులమిన్న యబ్బరపుపూఁబొన్న
పసిఁడిసలాక కప్రపుటంటిమొక, కుసుమబాణుకటారి కులుకుమిటారి
మొలకవెన్నెలతేట ముద్దుమూట కులుకువజ్రపుబొమ్మ కలువపూరెమ్మ
వలపులదీవి గోవజవాదిక్రోవి, బలుముత్తియపుగోవ పగడఁపుదీవ
చిత్తజువిరిముల్కి చిలుకలకొల్కి, క్రొత్తకస్తురిలప్ప గొనఁబులకుప్ప
వలపగొజ్జఁగిబంతి వన్నెలదొంతి, తళుకుటద్దపుదాలు తలఁగనిమేలు
నెరతనంబులప్రోవు నీటులతావు, కొరలుతేనియబావి గుజ్జుతేమావి
యాయన్నుమిన్నసోయగముఁ గన్గొన్న, మాయురె సురలైన మరులుగొండ్రెన్న
కలికి వేనలి కెనగాక మొగిళ్లు, వెలవెలబారుచు విడిమలల్ వట్టె
ముద్దియనిద్దంపు ముద్దునెమ్మొగము, నుద్దిపోలక మచ్చయూనె జాబిల్లి
ననబోడి బొమలయందముఁ గనలేక, తునియలై మరువిల్లు ఘూళినడంగె
కలికి బేడిస లింతికన్నులు జూచి, కలగి రెప్పలుమోడ్పఁ గానక యుండె
నాళీకదళనేత్రి నాసకునోడి, వీలి సంపఁగిమొగ్గ విప్పవోడంగె
తొవకంటి చెక్కులతోఁ దీటుగామి, రవళిసద్దముల రాఱాపులఁ బడియె
పడఁతి వీనులచెల్వు పడయంగరామి, నుడుగ కెంతయు వ్రేగుచుండె శష్కులులు
తెలివమెఱుంగువాతెఱ జోకగాక, తరిదప్పి చివురులెంతయు గారుపారె
ముగుద క్రొంజిగిదంతములకుఁ గ్రిందగుట, మగటాలు త్రాసంబు మానక పూనె
నుదురాజముఖియత్రి సద్దిగాలేక, నుడివడి మొరసేయఁజొచ్చె చిందంబు
లతివబాహువులకు నలిచేతులకును, బ్రతిగాక మడుపులంబడె బిసాంబుజము
లెలనాగి గుబ్బపాలిండ్లకు నోడి, పలువన్నియలఁ గ్రాగె బంగరుగిండ్లు

మదవతినూఁగారు మారిదిగాక, పొదలుతుమ్మెదచాలు పొదలలో నిరికె
జలజాక్షివళులతో సవతువోలమిని, పలుమరు తిరిఁగిలు భంగంబునొందె
చానపొక్కిలితోడ సాదృశ్యముఁ, గానక మడువులు గలఁగుచునుండె
లలిత నెన్నడుముఁ బోలఁగలేక సింగ, ములు గుహాల్ మూరి యొప్పఁడు బొబ్బరించు
పొలఁతిపిరుఁదుల పురుడుగాలేక, యిల మెత్తబాటూనె యిసుకతిన్నియలు
కరయాన తొడలపొంకముఁ గాంచనోడి, కరటికుండములు వక్రితమూని మెలఁగు
కలమగర్భములు వ్రాల్పుటిపిక్కలకు, తులగాక తృణమూనెఁ బది వెన్నుఁజూపె
ప్రాఁబోఁడి మీఁగాళ్లఁ బోలక నీట, తాఁబేళ్లు డాగెనొ దలఁజూపనోడి
యలివేణియడుగుల కనిశంబు నోడి, నలజలజాతబృందము బైల్పడియె.
తోయజాననచెల్వు దూకొనిపొగడ, వేయినోళ్ల భుజంగవిభునకుఁ జనదు
చిత్రాంగి యనుమాట సిద్ధంబుగాఁగ, ధాత్రి నమ్ముద్దుపైవలి నెలుంగొందు
తరుణాలఁ గన్నొన్నతెరిని రాయైన, కరఁగునటుండు లోకములోని జనులు
నరనాథ వెన్నకన్నను మెత్తనైన, పురుషుల డెందమప్పుడె జాలుఁగొనదె
కావున నయ్యింతిఁ గనుఁగొన్నయపుడె, భావజుఁ డరిమురి బాధింపఁజాగు
వేయినేటికి పట్టిమెట్టులు మాని, రాయడ యింటికిరమ్ము రమ్మనిన
మనుజేంద్రతనయుఁ డమ్మాటయించుకయు, వినఁబోక తనపాలివిధిగట్టి తోంచు
కొనిపోవ నరిగె తెళ్ళుపిసాళివాలు, కొనఁజూపు లెననిదిక్కుల దెక్కుచూప
తీరుగా కొనగోరదిద్దిన నొసలి, తోరంపు నిడుదకస్తురి రేక యొప్ప
బంగరుతగటుపుప్పటి వలెవాటు. రంగుల నల్లవ రాణబోసంగ
నిరవొప్పఁ బసిఁడితాయెతులు గొజ్జంగి, విరిసరంబులు జుట్టివ్రేసిన యోర
సిగమీఁద జరతారు చెంగులమేలి, జగరంగుగల బురుసారుమాల్ మెఱయ
తెలిహురుమంజి ముత్తియపుచౌకట్టుల, తళతళల్ చెక్కుటద్దములను బొదల
కలికిరాచిలుక ఱెక్కల లెక్కఁగొనక, యలరు బచ్చలతాళి యరుత వెలుంగ
నవరత్నమయ కంకణము లుంగరములు, వివిధభూషణములు వేనవేల్ వరల
దండిగా వజ్రాలుదాపిన మేటి, గండపెండెరము డాకాలఁ జెలంగ
పట్టుగా కటిమీఁదఁ బైచెంగులునిచి, కట్టిన జరిబాబుకానె భాసిల్ల
గోవజవాదియు గొజ్జంగినీరు, పూవుట్టతురుబింకపొక్కిలి మంచి
గందంబు కపురంబుగలపిన కలప, మందంబు మేనఁబాయక తావులీన
చెలువార మెలిచక్కి జెరవినమంచి, బలువమ్మి కెంపులబాహు శోభిల్ల
పుడమికిడిగ్గి యబ్బురపుపదేశంబు, లడరఁ గ్రీడించు జయంతుఁడో గాక

కంతుఁడో యామినీకాంతుఁడో నవవ, సంతుఁడో యని జనుల్ సారెకు నెన్న
చిత్రాంగి మొగసాలఁ జేరి యచ్చోటి, వేత్రహస్తులచేతి వెసతోనుమారి
పగడంపుగుండ్రకంబములు నీలంపు, జగిలెలు ముత్యాలజాలీలు చంద
మామరాగోడలు మగరాలమెట్లు, తామరకెంపు బల్ తలుపులు పులుగు
రామానికంపుతోరణము వెడంద, గోమేధికంబుల కొమరలు జార్లు
పిల్లికన్నన్ని రాబెడిదంపుటోడు, బిళ్లలు పటికెంపు బొండెలు పుష్య
రాగంపు వెనుచదరములు వాసములు, బాగైన యపరంజి పసిఁడినూలములు
గలిగి శృంగారవైఖరులఁ జెన్నారు, కొలువుకూటంబులు గుత్తంపుమిద్ది
యలు మల్లెసాలలు నాటకీములును, చలువపెంజవికెలు చంద్రశాలికలు
మొదలగు నిమ్ముల నిమ్ముగఁ గనుంగొనుచు, గొదుగక బంకుబంకులుదాటి చనుచు
గొజ్జంగిపూ నీటికొలఁకుల పజ్జ, గుజ్జుతేమావిమ్రాకులఁ బెనఁగొన్న
పరువంపు వలిదాకఫందిరిచాల్చు, సరసఁగ్రాల్ నునుగున్నసంపెగల్ దరసి
ప్రోది కప్రపుటంటిబోదెల చెంతఁ, బావొప్పు చంగల్వబావులు గడచి
వలపులుగుల్కు చెల్వపుపట్టివేళ్ల, చలువచప్పరములచాయల నిల్చి
తావుల్ గుబాళించు దట్టంపుమల్లె, పూవుఁబందిరుల చాపున విశ్రమించి
కలువరారాదోనిగముల జాల్వారు, చలువక్రొవ్విరిదేనెజక్కురల్ దాటి
పొన్నలు పొగడలు పోకబోదెయలు, సన్నజాజులు పనసలు దాసనములు
నిమ్మలు దబ్బలు నేరేళ్లనంట్లు, కమ్మరేగులు నారికడము లిప్పలును
మాదిఫలంబులు మారేడు లీడ, లాదియగు కేళీవిహార భూరుహము
లందందదాటి చిత్రాంగి లోనగరి, కందంబుగా నేగి యట నిల్చుటయును.
అప్పుడు చిత్రాంగి యబ్బురంబొదువ, గుప్పునలేచి యెకుర్కువ తత్తరమున
బిత్తరించుపిసాళిబెళుకువాల్జూపు, మొత్తముల్ తొగలనిమ్ముగఁగుమ్మరింప
వెన్నంటు గీల్గంటు వ్రేగునదట్ట, సన్నంపుటేఁగౌను జవజవలాడ
కట్టాణిముత్యాలకమ్మల డాలు, ధట్టించి చెక్కుటద్దములఁ జిందాడ
మేపూంతకలపంపు మేలినెత్తావు, లేపొంది దిశలనెల్లెడ గుబాళింప
గాటంపువలియూర్పు కమ్మదెమ్మెరలు, మేటితుమ్మెదల నామెతలకుఁ బిలువ
జిలుకుపైఠాణికంచెల పిక్కటిల్లి, కులుకుసిబ్బెపు గబ్బిగుబ్బలుప్పొంగ
బలితంపుచెంగావి పావడకుచులు, వలిపెక్రిందగట్టుచ్చు నల్వపైబొదల
మంజులాలంకార మణిగణకిరణ, పుంజములుడల విప్పుగగప్పుకొనఁగ
ఘంటల మొలనూలి ఘణఘణధ్వనుల, నంటి జంటగగిల్కుటందియల్ మొరయ

మురువైన హురుమంజి ముత్యంపుసరులు, పరిపరిగతుల గుబ్బలపై నటింప
కొరమించు తొలుకరిక్రొమ్మెఱుంగ నఁగ, చెఱకువిల్తుని వాడిచేకత్తి యనఁగ
తొగలసంగడికాని తునియ యనంగ, పొగడొందు జంత్రపుబొమ్మ యనంగ
లలితంపునవపుష్పలతికయో యనఁగ, జిలిబిలివలపులఁ జిక్కి యక్కొమరుఁ
దప్పకఁగన్గొని తడబాటుసెంగ, గుప్పగుప్పనమూరె గుప్పెళ్లకొలఁది
గుప్పెడు మరునివాల్కోలసోకులకు, ముప్పిరిగొను మోహమున బిట్టుపొలి.
జౌర వీనియొయ్యార మరరయ వేమారు, మారుఁ గుబేరకుమారు వేమారు
పొరలతాంగుళీసౌ రలరారఁ, గోరి చూచిన పూలకోరీనజీరు
దాడి నెంతేనియుఁ దల్లడపడుచు, వీడరేగుట్టెల్ల విరహాబ్ధిమునిఁగి
యమ్మమ్మ పీనిసోయగ మెల్లనోలిఁ, దమ్మిచూలికినైన దరమె వర్ణింప
గద్దరిజమిలిముక్కాలిచాల్ దెగడు, నిద్దంపు నిడుదపెన్నెఱకులవాఁడు
నిండుపున్నమకల్వ నెచ్చెలికాని, దండినేలెడు మోముఁదామగవాఁడు
మరునిసింగిణీల వేమఱు నుద్దిమీఱి, పొరినెగ్గులెన్ను కన్బొమ్మలవాఁడు
కలువరేకులసౌరుఁ గాదని కేరు, కలికిబిత్తరిసోగకన్నుల వాఁడు
మొగిఁ గ్రొత్తసంపంగిమొగ్గచాలుపుల, నగెడు చొకారంపు నాసికవాఁడు
మలయుచు గుజ్జులేమావిచిగుళ్లఁ, గిలకిలనవ్వు నున్గెమ్మోవివాఁడు
మొల్లమొగ్గలసొంపుమొగి దుటారంపుఁ, బిల్లగంబునగెల్చు పలుచాలువాఁడు
కలికి రేయెండనిగ్గులు వెదజల్లు, నలువైన చిన్నారినవ్వులవాఁడు
తళుకుటద్దపుడాలు దలకింపఁజాలు, చెలువంపు క్రొంజిగిచెక్కులవాఁడు
కడఁగి తొమ్మిదవలెక్కల లెక్కఁగొనక, వెడఁదలై గన్పట్టు వీనులవాఁడు
డంబారుబవరిగడ్డమువాఁడు సోయ, గంబూనుదరనిభకంఠంబువాఁడు
హరితనూభవ హస్తిహస్తోపమాన, పరికలితాజానుబాహులవాఁడు
వాటంపు వజ్రకవాటంపు గుంపు, నీటెల్లనుడిగించు నెరఱొమ్మువాఁడు
క్రొందుగక సింగంపుఁగొదమకూటువల, నదలింపదొరకొను నలఁతికౌన్వాఁడు
హెచ్చుగా గాటంపుటిసుకదిన్నియల, పిచ్చలింపఁగనాడు పిఱుదులవాఁడు
హరువైన నాడెంపు టనఁటికంబముల, గురుతరోన్నతి నెన్ను కురువులవాఁడు
తొడరి మారుని యంపదొనలసొంపెల్ల, సడలింపఁ దమకించు జంఘలవాఁడు
దట్టంపుజిగి మెట్టతామరవిరుల, నట్టిట్టుగాఁబల్కు నడుగులవాఁడు
జిగిమించు మేలిపసిండిసలాక, నిగనిగల్ దరిగించు నెమ్మేనివాఁడు
హా యిజ్జగన్మోహనాకారుతోడఁ, బాయక వర్తించుభాగ్యంబు నాకు

నెనయనల్వాడె పురాకృతపుణ్యమహిమ, ననుచు దిగ్గన వాని నరలేక కదిసి
వినయంబు నోరవును వేడ్కయును వలపు, నెనరును మురిపెంబు నెఱపుచునున్న
మెలఁతుక కారానమిన్న మ్రొక్కుటయుఁ, గిలకిలనగి వాని కేలుపట్టుకొని.
పగడంపుసకినెల పట్టెమంచంబు, తగటుబాలిసు మేలుతాపితాపఱపు
దిట్టపుపని దోమతెర జరతారు, పట్టియ జిలుగుహొంబట్టుశెలాడ
చందుగపెట్టెయల్ జరబాబుజీబు, చందువాముత్తెంపుసరుల జాలీలు
పన్నీటిగిండ్లు సంపఁగినూనెకొప్రివి, చిన్నారియడపంబు చిలుకపంజరము
గందంపుసాన చిక్కుపుగట్టె పెట్టె, మందసంబు విచిత్రమణిగవాక్షములు
కపురంపుబరిణె చిల్కలదివ్వెగంబ, మపరంజిపీణె పూటత్తరుకుప్పె
తూఁగుటుయ్యాల లక్కదూనెన తబుకు, బాగాలసంచి కప్రపుపేర్ల పుటికె.
నీలంపుకిటికికిచేల్ నిలువుటద్దములు, జాలవల్లికెలు పచ్చలగద్దెపీట
పసిఁడిపావలు తమ్మపడిగంబుపూల, విసనకఱ్ఱలు గొప్పవింజామరములు
వలపారు గోవజవాజిపంకిణులు, కలపంపుగోర నున్నస్తురిపెట్టె
కాటుకమచ్చెంబు గరుకరాటంబు, నేరైన చిటిచాప నెత్తంపుఁబలక
చిత్తరుగోడలు చికిలిముగ్గులును, పుత్తడితలుపులు పులుగురామెట్లుఁ
గలిగి కన్నులపండువులుగ నెలుంగు, బలుమానికెంపుటొప్పరిలోని కతని
కొంకక సరగగోడ్కొని చని పట్టె, కంకటిదరిఁ బైడిగద్దియ నునిచి
పసిఁడిగొప్పెరలతోఁ బన్నీరుదెచ్చి, పోసఁగ నాతనిపదాంబుజములు గడిగి
మలయజాగరుమృగమదఘనసార, మిళితాంగరాగంబు మెయినిండనలఁది
వలపులుగుల్కు చెల్వపుబోడ్డుమల్లె, యలరుపెత్తులు దద్ద యక్కుననుంచి
యపరంజిరేకుల ట్లిపరునాకులును, కపురంపుబాగాలు కాచుటుండలును
ముత్తెంపువలిసున్నమునుఁగూర్చి మిగులఁ, బత్తిఁ దాంబూల మర్పనముగావించి
ఘనతర నవరత్నఖచితభూషణము, లనుపమ చీనిచీనాంబరంబులును
కనకపాత్రికల ముంగల కానుకలుగ, నినిచి కురంగటునిల్చి నెత్తావి
క్రొన్నన నురటిచేకొని వలినాలి, సన్నగాడ్పులు వెదఁజల్ల వీచుచును
చిలుకపఠాణి తేజీవజీరుండు, బలుగబ్బిగుబ్బగుబ్బలులపై నినుచు
కలుకక్రొవ్వాడిచెంగలువపూములుకు, లరిమురి చూరఁజూర నదరంటిపార
నీలంపుగాజుల నెరిమించు పసిఁడి, కీలుకడెంపుడాకేలుచన్గుబ్బ
కెలనికిదార్పుచు క్రేఁగంటివాడి, సోలపుఁజూపులు కూర్మిజొప్పడఁజేయ
చిన్నారి తెలినవ్వు చెక్కుటద్దముల, వెన్నెలనిగ్గులవిధ మొదవింప

కమ్మచక్కెరపానకమ్ము లిమ్మనరఁ, గ్రమ్ము నుద్దెమ్మావి గదలించింపఁ
బలుకులఁ గప్పురంపుపలుకులు వొలియఁ, గులికి యచ్చిలుకలకొలికి యిట్లనియె.
రాజకుమార చంద్రమ నీహారంగు, భూజనంబులు దద్ద బొగడ నేప్రొద్దు
వీనులవిందుగా వినుచుండి యున్నఁ, డేనినుఁజూతునం చెంతయు మదిని
నివ్వటిల్లెడుకూర్మి నిచ్చలుఁ బెరయ. నువ్వొళులూరుచు నుడుగక యేచు
కలకు పెంజెఱకువిల్కాని ధాకలకు, మొలకపల్గాకి పెంపుడుల కూకలకు
నెరయు వాటంపుపన్నీటి వాకలకు, మెరయుటూటొటు కమ్మ్రదలపోకలకు
తులువ చెంగలువబందుగుని కాకలకు, కలికిరాచిలుకటక్కరుల మూకలకు
కోలఁకుల నెత్తావి సోకుడుల వీకలకు, మలయుకెందలిమతెమాళ్ళిమోకలకుఁ
డప్పయు నల్లంబు దల్లడిల్లంగఁ, బ్రొద్దోకయేడుగాఁ బొదలింపుచుండి
పున్నమరేతేనిఁబోలు నిన్నిప్పుడు, కన్నులపండువుగాఁ గనుంగొంటి
కోనసాగెపుణ్యంబు కోర్కెలీడేరె, మునునోమినట్టి నోములు ఫలియించె
గామిడియై పెక్కడగండ్లఁ బెనచు, కాముని కొకబొమ్మఁగట్టితి నింక
నెప్పుడు నీరాక కెదురుచూచుచును, మున్పిరిగొను మోహమునఁ గాగుచుండు
పతిఁబాసి వలవంతబడలు నిన్నేళ, గతియైతి వసుచులుగాచి రక్షింప
మేలు నీవొనఁగూర్పుమేలు మరల్పఁ, జాల నిన్నెప్పుడు నాసామిగాఁదలఁతు
జాగేల నాకోర్కె సఫలంబుజేసి, భోగింపు మిచ్చట పూసెజ్జఁ జేర్చి
పెట్టినకానుకల్ ప్రేమఁగైకొనుము, పట్టుగ నన్నుఁ జేపట్టుము టన్న
అవనినాయకసూనుఁ డప్పుడు వీను, గవకు వేఁడిసలాక గాడినట్లనుచు
బెడిదంబుగా పెద్దపిడుగునుబోలు, చెడుమాటయాలించి చిత్తంబుదలక
శివ మహేశ శశాంకశేఖర యనుచుఁ, జెవులుమూసికొని నచించె నిట్లనుచు.
చెల్లంబో కటకటా చెప్పనబ్రముగ, తల్లిరో యిట్లాడధర్మంబె నీకు
పరికింప నెరరాచపడఁతు లెందైన, ధర నన్యపురుషులఁ గలఁపఁగోరుదురె
చెవులకు వినరాని చేడ్పాటుమాట, శివశివా నాకుర్వ జెల్లునటమ్మ
కన్నియ యిటువంటికరతలు విన్న, విన్నమైన జనులెల్ల విస్మయపడరె
నీతివోవిడిచెదు నీవొక్కవిధము, మాతల్లి రత్నాంగి మఱియొక్కవిధమె
మదిరాక్షి నే నీకుమారుండ నాకు, గొదుగక యీపెద్దకొలఁ గట్టఁదగునె
కలికిరో నీవంటిగరిత లిల్లైన, నిలవల్వదనువార లెవ్వరు గలరు
వనిత నన్నొకలాతివానిఁగాఁ దలఁచు, కొని యుపచారము ల్గూర్పనాయంబె
క్షితిఁ దల్లిదండ్రు లార్జించిన సొమ్ము, లతివ పుత్రులవిగా కరయ నెవ్వరివి

నీవిచ్చుసొమ్ము లిందె దాచుకొందు, కావలసినవేళ గైకొందు జుమ్ము
సితకరవదన నాచేతిపార్శ్వంబు, గతిదప్పివచ్చి నీకడ నుండుటయును
దానికై నగరివో ధరణీశ్వరుండు, లేనిచో నైన వాలెనుజంకులేక
పినతల్లివని యాత్మఁ బెద్దయునమ్మి, యనువునజేరి నీచరణపద్మములు
గనుఁగొని మ్రొక్కఁగఁ గంటి వాల్గంటి, కనికరంబెలయ నాకలరవోత్తమము
నిడి సత్వరంబున నింటికిబనుపు, మిడుమలఁబెట్టక యిదుమాజ్ఞ యనిన.
కలకలనవ్వి యక్కలకంఠకంఠి, పలికె నిట్లని యహో బాపురే యెందుఁ
బంతంబువోనాడి పడఁతి దావలము, నంతకన్నఁ గొఱంతె యననిపైఁగలదె
పార్శ్వంబునెపమూని భావంబులోనఁ, బర్వుకోరికల నాపజ్జనువచ్చి
యక్కట నాచేత నాడింపఁబూని, చిక్కులఁ బెట్టఁ జూచెద వేమొకాని
నీ చొకారంబును నీజాణతనముఁ, జూచిన యమ్మాట చోద్యమై తోఁచె
సంతసంబున మున్ను పిల్లకుఁబోయి, యుంత దాచినయట్ల మోమోటమేల
వలనొప్ప నృపభోగవనితను గాని, తలఁప నే నీపినతల్లిని గాను
నీకుమారుఁడనంచు నిజమువల్కితివి, నాకు మారుఁడవె డెందమున భావింప
పాపంబునకు భీతిపడియెద వాస, వాపుటకన్నఁ బాపంబింకఁ గలదె
వలువనివాపులు వరుసలుఁ దెచ్చి, కలిగిన మేలువో కడవెట్టు నెను
చేతికివచ్చునిక్షేపముఁ బార, వేతురే యేలాఁటి వెంగళులైన
కామించి తనపట్టిఁ గవసినయట్టి, తామరచూలికి తప్పేమి గలిగె
గురుపత్నిఁ గూడిన కువలయాప్తునకుఁ, బరికింప మఱియేమిపాపంబు వొడమె
దోసంబు మఱదండ్రితోఁ బొందొనర్చు, వ్యాసుసంయమి నేమి యాపద బట్టె
గొదుగక మునికాంతఁ గూడినయట్టి, త్రిదశేంద్రు నేమిబాధించె బంకములు
మేనత్తతోఁ గూర్మిమీఱ వేమాఱు, మీనకేతనుకేళి మెలఁగిన కృష్ణు
నెవ్వార లెగ్గుగా నెన్నికయిడిరి, కావున నీశాస్త్రకరతలు మాని
హాళి రాచిల్కవయాళి గయాళి, కేళినేలుము కవుంగిట గదియించి.
అనవుఁడు నృపపుత్రుఁ డహహా యోయమ్మ, మునుదేవతలు చోద్యముగఁ జేసినట్టి
పనులు వారికి చెల్లుబడియయ్యెఁ గాక, మనుజుని కట్టు చేమాకొఁ బొసంగు
పరికింప వసుమతిపాలుని భోగ, తరుణిని గాని నీతల్లిఁ గాననుచు
ధనశాక్షి నాకు త్రివ్వధర్మంబె నీకు, శివశివా మఱివావిచెడ మందుగలదె
వేఁడ్రింపుఁబలు కిందువింటిమి గాని, తండ్రిగైకొనునిందె తల్లి యకాదె
యారనిచలమూని యమ్మరో మిగుల, నాఁడదినపుట మేరా నీవు నన్ను

కొను కెంపుటట్టులోఁ గ్రొన్ననపాను, పునునుంచి యందు నేర్పునవ్రాసినట్టి
చిత్తరురూపులఁ జేసన్న జూపి, చిత్తరి యతనితోఁ జేరి మట్లనియె.
మది జెలంగి కుమారమన్మథ చూడుము, మదె నందనందనుం డర్మిలి నొక్క
కులుకుఁబ్రాయఁపు గొల్లగుబ్బెత గుబ్బ, లలమిపట్టి నఖంబు లదిమినసొగసు
కనుఁగొను మదెయొక్కకలికితోఁ గృష్ణుఁ, డెనసి కౌఁగిట గదియించినబాగు
వీక్షింపు మదె యొక్కవేశతతో వెన్నుఁ, డిక్షుకార్ముకకేళి నెనసినలాగు
రాధపైకొని యుపరతిసేయఁ జెలఁగు, మాధవు నదెచూడుము ధరాధీశ
యిద్దఱుచెలులపాలిడ్లు హస్తములఁ, దద్దయుబిగబట్టి తమినొక్కముద్దు
గుమ్మ కొఱిందలకుచెక్కులు ముద్దుగొనెడు, కమ్మవిల్తుని తండ్రిఁ గనుమదె మో
గాధినూనుఁడు మేనకనుగూడి పల్ల, వాధరంబానుట యల్లదె చూడు
దారుకావనమౌని దారలఁ గలసి, కేరెడు నదెచూడు గిరిసుతారమణు
నదెచూడు మునిపత్నినంటి జంభారి, మదనాహవమున నెమ్మదిఁ గేరు తీరు
తొడలపై రతినుంచి తొడరిముద్దాడు, నేవింటిదొర నదెవేడ్కఁ గన్గొనుము
గురుభామయగు తారఁ గూడి సంభోగ, సరణిఁ దేలెడు నదె జాబిల్లి జూడు
రాజరాజసుతుండు రంభతోఁ గలసి, గాజుటోవరిలోనఁ గడఁక ననేక
చిత్రబంధంబులఁ జెలఁగెడుచొప్పు, ధాత్రీశ యల్లదె తప్పకఁ జూడు
మనుచుఁ జిత్తరుపులన్నియుఁ జూపి, పెనచు మోహమున దూపిలుచున్న నతఁడు
తలవంచి మఱలనుత్తరమీక మనెని, గలకమీర పరాకుగానున్న నలికి
యలికి కేకులహాహాహాళికి చిలుకలర, వలికి గద్దరి పికావళికి పూఁబోదల
వలికి మందపుకరువలికి పేటాడు, కలికిరాయంచ తెక్కలికి చెంగలువ
చెలికి గాటపుసూడుచిలికి కొఱిందమ్మి, ములికి మొత్తముల నిమ్ముగగుబ్బిమ్మ
గుళికియార్చు కడిందికూళయంకిలికిఁ, గలికి వోనులికి యక్కటకటా వీఁడు
చలిగూటిపై వెన్నసరణి నించుకయుఁ, జలియింపకున్నాఁడు జాగేలయింక
బలిమిఁ బైకొనినైన భావజుకేళిఁ, గలసిభోగింపక గాదని చూచి
కరకంకణధ్వనుల్ ఘంటారవములు, చరణమంజీరనిస్వనములుఁ జెలఁగ
గొదగొని నెత్తమ్మికొలఁకున కురుకు, మదము లేనుఁగగున్నమాడ్కి పైఁబడియె.
అటుల పైఁబడు బల్గమాలి పొరియాలి, నటుదోఁచి గుండెఝల్లని విలిపొర
హొపరమేశ మహాదేవ యనుచు, భూపసూనుఁడు సొమ్మబోంది వేతెలిసి
పెగడబిడ్డఁడు మున్న బెకుకచందములఁ, దగిలిచెప్పినమాట తలఁపుననిడక
తవిరివచ్చుటకిట్టిదెసఁ జెందవలసె, నవునీశ్వరాజ్ఞఁ దోఁచియుఁగనశం బగునె

యని తలయూఁచుచు నసురుసురనుచుఁ, గనుదోయికొనల వెక్కసముగ జాలు
కొను బాష్పకణములు గోళ్లమీటుచును, తనువు గంపింప గద్గదకంఠుఁడగుచు
పెదవులు దడపుచు పెంపెల్లఁదూలి, కొదుగుచు దైన్యంబుగొరల నవ్వాలు
గంటిఁ గన్గొని పల్కెఁ గటకటా యిట్టి, కొంటెతనంబుఁ జేకొని యెదేమిటికి
తల్లి పురంధ్రిమతల్లి యనంగ, నెల్లగా బ్రతుకుటయెల్ల మేల్గాదె
చేతి మామిడిపండు చెదరంగ వైచి, యాతలిమూసిడిపం డ్లర్థించినట్లు
నిరుపమగుణుఁడైన నృపుని వంచించి, పరునిఁ గామించుట పాడియే? నీకు
పరకాంతఁ దల్లిఁగా భావించు నేను, హరహర పినతల్లి నంటఁగోరుదునె
పరమేశు నాన నీపదములసాక్షి, ధరణీశు నాన నిట్లు దలఁపనింతైన
నెరవెఱుంగక వట్టివేఁడివగుచు, ధర నపకీర్తిఁ జెందఁగఁ గోర దేల
వినువిను నాబుద్ధి వివరించిచూడు, పనివినియెద నింక పార్వంబు నొసఁగు
మనుచు దిగ్గన లేచి యరుగ నూహించు, జననాథసుతుని కేల్ సయ్యనఁబట్టి
గురుకుచ కమ్మంగఁ గూర్చుండఁబెట్టి, దరిలేని మదనవేదనలఁ గాసిలుచు
మాటికి వరదలై మానక తొరుగు, కాటుక కన్నీరు కడకు మీటుచును
కొలఁదికి మించు డగ్గుత్తికతోడ, నెలయు నెలుంగున నిట్లని పలికె.
ఔర మారునకు నన్నగ్గము చేసి, యూరకె జుడిగిపో నూహించెదేమొ
పిల్లిపట్టిన కోడిపిల్ల కెంతైన, నల్లన జుడిగిపోనగునె చర్చింప
గట్టిగా నిన్ను నా కౌఁగిటఁ బట్టి, బిట్టు మారుని కేళి బీడించి కోర్కె
దీర కెందలిరువాతెఱపానకంబుఁ, జూరలాడక మానసుమ్ము నీయాన
యెఱుఁగ నేరవుగాక యెన్ని పుట్టువుల, తఱినబ్బు మకరకేతననిశాతాస్త్ర
జాలవ్యథాభిన్నసకలాంగు లగుచు, కేలఁ గపోలముల్ గీలించి పైని
గాలిసోకిన వెన్నకరణిఁ గరంగు, గోలలఁ గౌఁగిటఁ గూర్చు భాగ్యములు
బహుయత్నములఁ గుంది పడయంగ రాని, మహిళావతంసంబు మరుకేళిఁ గోరి
మక్కువతో బతిమాలిన వినక, విక్కి చిక్కులు బెట్టు వెంగళిగలఁడె
కోతికి నబ్బిన కొబ్బరిపంటి, రీతియైతోఁచె నీరీతి యివ్వేళ
పడుకైనఁ గరఁగి వేబడనగుఁగాని, గడితంపు నీమది గరఁగదయారె
యేలరా రతిదేల్చి యేలరా తాళ, జాలరా మదిలోనఁ జాలరాగిలిత్రి
కూళరా చిల్కబల్ గుఱ్ఱపుజోదు, పాల రాపడనీక బ్రతికింపు మిప్పుడు
ప్రాణదానముకన్న బరమధర్మంబు క్షోణిలోఁ గలదె నిక్కమిది వెఱుఁగనె
సారెకు దల్లియట్ల శంకనొందకుము, వారకాంతల కెందు వావులుగలవె

నీవంటి సద్గుణనిధి కివ్విధమున, నావంటిచెలి సేచ న్యాయంబుగాదు
ద్రోహినై యిపుడానఁ ద్రోచితివేని, స్త్రీహత్య నీకిట సిద్ధించుఁ జుమ్మ
కావున నికఁ బెక్కుకబదలు మాని. | కావు నన్మరుని కాకలఁ గుందనీక
యనుచువాకిలిమూయ నటునిటుఁ జూచు, వనితచొప్పెఱిఁగి భూవరసుతుఁడపుడు.
పట్టినపంత మిప్పాపాత్మురాలు, గట్టిగా మాన దేకరణిఁ దెల్పినను
కామాంధకారంబు కన్నులఁ గప్పి, యేమియుఁ గ్రిందుమీఁ దెఱుఁగదు దీనిఁ
బొదవినఁ గందర్పభూతంబు నింక, వదలింప నేరికి వశముగాదనుచు
గుప్పునలేచి యెక్కువదిగుల్ మీఱఁ, దప్పించుకొని పోవఁదలఁచిన నెఱిఁగి
యప్పడంతుక వానికడ్డమై పెనఁగి, దుప్పటికొంగుఁ బొందుగ కేలఁబట్టి
యోనవు మేలుమే లౌర నీబుద్ధి, మానవుగద యెంత మంచిజేసినను
ఫలరసాస్వాదంబుపసయెల్ల ముద్దు, చిలుకగా కెఱుఁగునే చెనఁటికాకంబు
మృదుమరందముతావి మేలైన తేఁటి, కొదమగా కెఱుఁగునె గొంటుజోరీగ
కామినీసంభోగకలనాసుఖంబు, పామరుఁ డెఱుఁగునె బలుదంటుగాక
వేమఱు బతిమాలి వేఁడిన వినక, సోమరివై రిత్త జూఁడుగఁ జూచెదవు
కోమరుఁ బ్రాయఁపుముద్దుగుమ్మ కౌఁగిటను, తమిఁ జెలంగని మగతన మదియేల
చెలువుఁడ కౌఁగిటఁ జేర్చి కెంపెదవి, పలుచని చక్కెరపానకం బాని
తళుకులేజెక్కుటద్దములు ముద్దాడి, యలరువిల్తునికేళి నలరింపు మనుచుఁ
జేయెత్తి మ్రొక్కిన శివశివా యెంత, గయ్యాళితనమూనెఁ గలికి యటంచు
నాకొన్న పులివాత కబ్బిన కంచి, మేకచందంబున మెత్త బాటూని
యేమియుఁదోఁచ కానృపకుమారకుఁడు, పైమీఁది దుప్పటి పాఱంగవిడిచి
సరగున నవలికి చంగునదాటి, యరిగె రాహువుచేతి యాతనఁబాసి
బొనర షోడశకళాపూర్ణుఁడై యెలమిఁ, దనరారు సారంగధరుని చందమున.
అటులేగు నృపతనూజాగ్రణిఁ జూచి, తనరఁగఁ జేతివిత్తము పోయినట్లు
మొగము వెల్వెలఁబాఱ ముకియెల్ల సడలి, పొగలుచు వేడియూర్పులు సందడింప
నుసురంచుఁ గొలకొల యుప్పతిలంగ, బిసరుహానన సంద్ధు పెటపెటఁగొఱికి
యోరిటక్కరికాన యోజలేకిట్లు, పారావతంబు నెపంబూని వచ్చి
రమణుఁబాసి విరాళిఁగ్రాగుచో మిగులఁ, దమిరేఁచిచనెడుగదా తాళుతాళు
మంచిది కానిలే మాబాగు రాజు, వంచనలేక రావలెఁగదా నిన్ను
గట్టిగా నెన్నైనఁ గల్లలు జెప్పి, కట్టి నట్టడవిలోఁ గాళ్లుఁజేతులును
జెలపింపకున్న యిసీ మాదుపేరఁ, బిలువర నన్ను నప్పిమ్మట నింక

ననుచుఁ దర్జనిఁజూపి యదలించి పలుకఁ, గని గుండెలవసిపోఁ గాళ్ళాడ కతఁడు
నిలిచి యయ్యోతల్లి నీతప్పదెచ్చి, యళుకక నాపయి నంటించి కినుక
దండింపఁజూచుట తగవె నీమాట, పండగంబున నేమి ద్రోచితినమ్మ
కొలవచ్చుపని కియ్యకొనకుంటిఁ గాని, మెలఁతరో నీయాజ్ఞ మీరుటలేదు
నిముషసౌఖ్యమునకై నెరయదుఃఖముల, జమునిచేఁబడలేక జంకెద నింక
విభుఁడును నీవు నెవ్విధి నొనర్చినను, శుభగాత్రి దైవాజ్ఞను మ్మటమీఁద
తల్లివిషంబిడ్డ తండ్రిమ్ముకొనిన, నెల్లైన మాన్పవా రెవ్వఱు గలరు
సెలవిమ్ము పోయివచ్చెద మదిఁదల్లి, యలుగక దయయుంచుమని యటఁ దరలి
తమనగరునకేఁగి తజ్ఞుల రాచ, కొమరుల నిండ్లకు గొబ్బున బనిచి
యంతఃపురంబున కరిగి యత్యంత, చింతాసమేతుఁడై చెయివొంది నులక
కంకటిపైఁబడి కదయిదరాని, జంకున గుండియల్ ఝల్లుఝల్లనఁగఁ
బండుచు లేచుచుఁ బలవరింపుచును, కొండ పైఁబడ్డలాగున వ్రేగుగదుర
నుసురంచుఁ బొరలుచు నూర్పులు నిగుడఁ, బసచెడి దైన్యంబుఁ బొదుకొనంగ
నయ్యయో పార్వంబు నాకసంబునకు, నెయ్యంబుతో నేల నెగరవైచితిని,
వైచిన మఱల నావంకకురాక, యాచండిపులుఁ గేల యటతేలిపోయె
పోయెఁబో మఱియెందుఁబోవక యదియె, దాయదైయె చిత్రాంగిదరి నేలవ్రాలె
వ్రాలిన నట్టైపోవఁగనీక యేల, బేలవై దానికై బిరబిరఁ జనితిఁ
జనినఁ బార్వంబునొసంగ కాయమ్మ, మనసునఁ గొఱగానిమాటేల దలఁచె
తలఁచినఁ గాదని తప్పించుకొనిన, నలిగి దండించఁగ ననఁగ నేమిటికి
కొఱమాలి విధి యెన్నిగొడవల నిడిన, నెఱిఁగి పోనిడుకొన నెవ్వరితరము
మంచిది విధుకళామాళి యేరీతి, నుంచిన నారీతినుండక తీర
దాయమబాధనం దడలుటకన్న, నీయమబాధ నిందేమైన లెస్స
యనుచు డెందమున మహాదేవు నభవు, నునిచి తద్దయు ధైర్యమూనుకొనియుండె.
అక్కడఁ జిత్రాంగి యాత్మలో మిగుల, నక్కుమారకుని యొయారంబుఁ దలఁచి
హా వాఁడు నావల పాఱడిఁజేసి, భావజున్మనిబారిఁ బడఁద్రోచి చనియె
మధుకరంబులకు మన్మధుశరంబులకు, మధు పరభృత కీర మందసమీర
విధుకరంబులకు నెవ్విధిఁ దాళుకొందు, విధియొదవించు బల్వైత కేమియందు
నేమిసేయుదు నింక నెటువలె నోర్తు, నీమహావిరహాబ్ధి నెబ్భంగిఁగడతు
నమ్మకచెల్ల నాయట్టి సుందరికి, యమ్మోహనాంగుపొం దలవడ వలదె
మఱుఁడు వేలుపురాకొమరుఁడుఁ గురంగ, ధరుఁడుఁ గుబేరనందనుఁడును వాని

కాలిగోరన బోలఁగలరె యయారె, చాల నెన్నికఁగన్న జగవన్నెకాఁడు
వానికౌఁగిటిలోన వదలకఁ గదిసి, సూనచాపునికేళిఁ జొక్కక యున్న
యీజవ్వనంబేల యీసొగసేల, యీజగరంగేల యీశివియేల
కటకటా వానితోఁ గట్టడినలువ, కుటిలుఁడై యేటికిఁ గూర్పకపోయె
ననుచు నగ్గలమైన యంగజవ్యథల, మునుఁగుచుఁ బలుగోరములఁగుంద నపుడు
ముద్దుగుమ్మకు శిలీముఖమయ్యె తేఁటి, తద్దయాశుగమయ్యెఁ దరుణికి గాడ్పు
కలికికి పుండరీకంబయ్యె తమ్మి, పొలఁతికి సురపొన్న పున్నాగమయ్యె
శరమయ్యెఁ జెలికి కొజ్జంగిపూనీరు, హరిణేక్షణకు బర్హి యయ్యెను నెమ్మి
యతివ కగ్నిశిఖాంకమయ్యెఁ గుంకుమము, సతికిఁ గప్రము ఘనసారమైయొప్పె
మఱియు గాటంపుటుమ్మలికెల్లైలయ, తెఱవ మెల్లనె సోలి తెలివొందిసారె
హరహరయంచు రామాయంచుఁ జక్రి, ధరయంచు మకరకేతనకోకిలాని
లసులదాడికి లోఁదలంకి పల్కుచును, గమకమై తద్దయు గాటమై మదిని.
బెనఁగొను కినుకచే బిరబిరలేచి, ముసుకొని మేనిసొమ్ములు దీసివైచి
కులుకుగుబ్బలు వాడికొనగోళ్ల నెత్తు, రులు జాలువారంగ గ్రుచ్చిద్రచ్చుకొని
పొసఁగ దట్టఁపు మైలపుట్టంబుఁ గట్టి, నొసలఁ గస్తురిబొట్టు నూల్కొనఁ బెట్టి
తలను వాసెనగట్టి తడయక కట్టి, బలుచీఁకటింటిలోపల నొకమూల
నిలఁబడి మూల్గుచు నెనలేనివెతలఁ, బొలయుచు నుసురంచుఁ బొరలుచునుండె.
ఆలోన వనికి వేటాడంగ నేఁగి, వాలినికడిమిమై వర్తిలుచున్న
రాజమాహేంద్రధరాతలాధీశుఁ, డాజగన్మోహినియైన జిత్రాంగి
చెలు వాత్మఁదలఁచి కెంజివురువిల్కాని, ములికిమొత్తముల బాముల కోర్వలేక
కలఁగుచు రేయెల్లఁ గడపి వేకువను, తలకొనువేడ్క సత్తాఘున దరలి
దొరలగ్రమునఁ జెల్మిదొరలమెలంగఁ, గరము పెల్లున భటోత్కరము చెలంగ
గడలసామరులు నల్గెలవర్తింప, పడగలవార్చును పడగమియింప
గములుగూడుకొ తురంగములపై నెక్కి, కొమరుఁబ్రాయఁపురాచకొమరులు నడువ
వంతులనెక్కి మావంతులు మత్త, దండులపై మహోద్దండత సలగఁ
బసిఁడిబెత్తపువారు బలసియిర్వంకఁ, బసనెసంగుచు బరాబరు లొనరింప
తురగరింఖాసముద్ధూతప్రభూత, ధరణీపరాగంబు తపనునిగప్ప
భేరులు తుడుములు పెద్దబూరలును, వీరకాహళికలు విప్పుగా మొరయ
నాలపట్టములు ముత్యాలవెల్లులును, జాలువాయరిగెలుఁ జామరంబులును
గొనియాడి గీలుడాకొన వెంటరాగ, నెనలేని బలుకీవి యొసఁగ నేతెంచి

మణికేతనముల హేమనికేతనముల, గణికాగమణుల ముక్తాహారమణుల
జవఘోటకముల నుజ్జ్వలహాటకముల, నవతోరణముల నున్నతవారణముల
వనజాలకముల కేవలజాలకముల, ఘనవితానముల సత్కవివితానముల
రాజమార్గముల నీరంధ్రదుర్గముల, వాజిశాలికల సువర్ణడోలికల
నసమసౌధముల దివ్యావరోధముల, ప్రసవవాటముల శుంభత్కవాటముల
భద్రవాద్యముల నేపథ్యచోద్యముల, శూద్రనాయకుల నక్షుద్రగాయకుల
నృపతనూభవుల నిర్ణిద్రవైభవుల, విపణిపద్ధతుల సంవృతబలోద్ధతుల
శ్రుతినాదముల విశ్రుతవినోదముల, క్షితిసురావళుల నంచితమహోకులుల
వివిధవర్తకులఁ బ్రవీణనర్తకుల, సవనధామముల యోషాలలామముల
సరిదనీకముల శశ్వత్తటాకముల, వరతపోధనుల భాస్వరవణిగ్జనుల
ననయంబుఁ గడుమనోహరలీల నెలసి, తనరారు తనరాజధాని సొత్తెంచి.
వందిమాగధుల్ కైవారముల్ సేయఁ, గ్రిందుగా నర్తకీగణము నర్తింపఁ
గలధౌతపాత్రిలఁ గప్పురంబుటారఁ, తులునించి పుణ్యసతుల్ నివాళింప
నెలరాలమేడల నిలిచి నాడెంపు, జలువల ముత్యాలసేసలు జల్ల
తొడరి పౌరణాగండ్ల త్రోవల రాచ, పడతు లీక్షింపుచు భళిభళియనఁగ
నాగమోక్తముగ ధరామరోత్తములు, మూఁగియాశీర్వాదములు బొనరింప
నుడుగక నాగరు లుడుగరలిడుచు, బొడగనశుభతూర్యములు బిట్టుమొరయ
కొలువుకూటముసొచ్చి కొంతసేపచటఁ, గొలువుండి యెల్లఱఁ గొబ్బునఁబనిచి
యంతఃపురంబున కరుదెంచుటయును, జెంతల నుడిగెంపుఁజేడియల్ డాసి
తరల సంపఁగినూనె దలయంటె రాజు, తిలకంబునకు వధూతిలక యొకర్తు
నలువగాఁ గస్తూరినలుగిడె నొక్క, తలిరాకుఁబోడి భూతలమహేంద్రునకు
కల్లయగంధామలకంబిడె నొక్క, కలికి నృపాలశేఖరుని యౌదలను
చాలుగొజ్జెఁగనీట జలకంబులార్చె, కలకంఠకంఠయొక్కతె నృపాగ్రణికి
తడియొత్తె నొక్కపుత్తడిబొమ్మ యొంటి. పడఁతుక వసుమతీపాలముఖ్యునకు
వలిపెమడుంగువల్వలు గట్టనిచ్చె, జలజలోచన యోర్తు సార్వభౌమునకు
కలపంబు మేనిండఁ గలయనలందె, పోలఁతిమిన్నయొకర్తు భూనాయకునకు
చేరి క్రొవ్విరిసరుల్ సిగఁజుట్టె నొక్క, వారిజేక్షణ ధరావరకుంజరునకు
నవరత్నమయభూషణము లలరించె, పువుబోడియోర్తు సొంపుగ మహీపతికి
పసిఁడిపళ్లెరమున భామినియోర్తు, రసిరసాన్నములిడె రాజన్యమణికి
యెంగిలివార్వ నీళ్లిడె నొకమోహ, నాంగి పొంగి మహీభృదవతంసమునకుఁ

గుమగొప్ప మణిపీఠిఁ గూర్చుండఁ జేసి, సుదతియొక్కతె కేల నూనెఁ జేర్చెను
కప్రొంపువిడె మొక్కకాంతామణియు, నృపతికందిచ్చెఁ బూనికజేసి యొక్కప్పుడు.
అంత నా సర్వాంగసౌభాగ్యనాయకుండు, సంతసంబునఁ బొంగి సయ్యాటలను
సవరించు బంగరుపావలు వొడిని, మసలక చిత్తారిఁగి మణిసౌధమునకు
నరుదెంచెఁ దెలియున్న యరుదెంచినట్టి, దయయుంగఁజని కన్నెదనరి చెంగటను
గనుఁగొని యిదియేమొకా కల్గెనేఁడు, గనుఁగొన వీకటీరుఁగా మన్నెనటను
మెల్లనె యొద్దనర్మిలిఁ గూరుచుండి, యుల్లంబునఁ దలఁకి చయ్యొగ్గి కనినా
నెలఁత నీ తలగొఱ్ఱిష్ట నిన్నెనతేమి, పలికిరి కొలువుగానికులుములు నాండ్ల
దెలుపుమా పట్టికోపించి నీయెడుతోఁ, చలమారి దండించి చాల నెంచెదను
నీమాటఁ జెప్పిన నీయాజ్ఞ వినెద, భామినీ పాదముపాన్పైన నిలుచు
దొరలుఁ గింకరులు మంత్రులు పురోహితులుఁ, గడయాన నీయానఁ గడవకయుందు
తలఁపున మెలఁగుచు నవిలియేఁ నెలఁగ, నలుగఁ గారణమేమి యలికేశనీవు
తగు హంసతూలికాతల్పముల్ విడిచి, పొగలుచు నేలపైఁ బొరలాడనేల
చీనిచీనాంబరశ్రేణులుండఁగను, చానరో మలినవస్త్రముఁ గట్టనేల
తొడవులు సడలించి తోరంపుమేను, బడలఁ బెన్గొనకుఁ బొల్పెడనేల
చిలుకబోదలను మచ్చికఁజేసి ముద్దు, చిలుకపంజరంబులఁ జెప్ప నేమిటికి
నెమ్మికూటువల నెన్నిక గూడబెట్టి, నెమ్మితో నాటలు నేర్ప నేమిటికి
బట్టిగాడుల కేలఁబట్టి యుంపార, గట్టిగా మాటలు గరప నేమిటికి
తెలిసిట్టగమిఁ జేరఁదీసి మేల్ బుద్ధి, దెలిపి మెల్లనె నడల్ దిద్దనేమిటికి
యొలనాగ సోయగంబెలయఁ జెలంగి, యొలమితోఁ మూఁగుటువెన్నెలలో నాడనేల
సెంపార వలిజిలిబిలిపాట పాడి, యింపుగా వీణె వాయింప నేమిటికి
తళుకుకొమ్మిమ్ముఁ జూటద్దముఁ జూచి నొసల, నలఁతిఁ గస్తూరినామ మలరింపనేమి
గమగమవలచు చిక్కనిమంచిగంధ, మమరఁ జన్నుబ్బలి నలఁద నేమిటికి
జిగిమించు క్రొత్తక్రొజ్జెఁగపూసరములు, సొగసుగాఁ గ్రొమ్ముడిఁ జుట్ట నేమిటికి
కలికిరో చొక్కపుఁ గప్పురంబు గూర్చి, చెలువార దములంబు సేయ నేమిటికి
యిన్నాళ్లవలె నాకు నెదురుగా వచ్చి, చిన్నారినగవులు చెంగలింపంగ
బలుకుచు తళుకువాల్ గొనజూపు తెలయఁ, బలుమరు వలపొందఁ బలుక నేమిటికి.
చెల్లంబొ నీవర జేసి యిట్లున్న, తల్లడంబున నెట్లు దాళుదుయిందు
కలనైన నే నిను గాదని మరుని, కలన నొంజికోకయుంతఁ గలదాట కలదె
చిలుకలకొల్కి నీచిత్తంబెఱుంగు, తలిరుబల్లిదె సాక్షి తామరసాక్షి.

జగమున నీవంటి సరసురా లెందుఁ, గనపడదని సారె కాత్మలోఁ దలఁతు
కలికి నీపాలిండ్లు గజనిమ్మపండ్లు, పొలఁతి నీకెమ్మోవి పూదేనెబావి
చాన నీనెమ్మోము జాబిల్లిగోము, మానిని నీకురుల్ మరునివాగురులు
వనిత నీనూగారు వలిదేటిబారు, వినుతాంగి నీబొమల్ వెడవింటికొమలు
చెలియ నీమీఁగాళ్లు చిన్నితాంబేళ్లు, మెలఁత నీమేసారు మేల్మిబంగారు
మమ్మ నీకెనయైనమగువ లేదెందు, మమ్మరసేయక మక్కువఁజూడు
వలరేని దాడికోర్వఁగఁజాల నింక, చెలిమితోఁ గౌఁగిటఁ జేర్చి రక్షింపు
ముగుద నీకెమ్మోవి ముద్దొసంగినను, పగడంబులును మంచి పలుగెంపు లిత్తు
నతివ నీవేనలి యంటనిచ్చినను, ప్రితిలేని వేల్పుఁరారతనంబు లిత్తు
చెలువ నీచెక్కులు చేముట్టినపుడు, కళుకువజ్రపురాలు కానుకలిత్తు
ననబోఁడి ననుఁజూచి నవ్వినయపుడె, యనువొప్ప ముత్యాలహారంబు లిత్తు
కులుకుగుబ్బలు గోర గుర్వ్వనిచ్చినను, వలనొప్పఁ బలుజవాబంతుల నిత్తు
చలముమానవె యింక చక్కెరబొమ్మ, మొలకనవ్వులఁజూడు ముద్దులగుమ్మ
తాళఁజాలనుసుమ్మ తలిరులేఁగొమ్మ, మేలమేటికి లెమ్మ మిసుకుపూరెమ్మ
కాముసేలింపవె కపురంపుదిమ్మ, వేమరు ననుఁబ్రోవు వెలలేని సొమ్మ
యనుచు మోహము నిల్పనలవిగాకున్న, ఘనతర మాణిక్యఘటిత కిరీట
చటులకాంతిచ్ఛటల్ జగతిపైఁ బర్వ, నిటలంబువంచి తన్వికి మ్రొక్కులిడెను.
అటుల మ్రొక్కిన నగ్గయాళిపొలంతి, పటుగతిఁ దనదు కాపట్యంబు నెఱప
నిదెయదనంచు లోనెంచి యించుకయుఁ, గొరగక రాజన్యకుంజరుండులుక
నునురఁచు వేడినిట్టూర్పు నిగుడ్చి, మునుఁగు మెల్లనెతీసి మూల్గుచు నేలఁ
గేలూనుకొని లేచి క్రేఁగంటఁజూచి, వాలుఁగన్నులనీరు వరదలై పాఱ
గొడవలు బెరయ దగ్గుత్తికమీర, బుడిబుడి నెడయేడుపులు దోఁపఁ బలికె,
జననాథ వేటకుఁజని నీవరణ్య, మున నున్నచోఁ బ్రొద్దువోక రాచిలుకఁ
గరముఁబూని బంగరుమేడమీఁద, నిరవుగాఁ గ్రీడించునెడలఁ బ్రాతేయ
కరరేఖయోయనంగా దివినుండి, పరువడి నెకవెల్ల పార్వంబువచ్చి
చెంతవ్రాలినదానిఁ జేకొని మెలఁగు, నంతలో కడిదియొయ్యారంబుమీఱ
పారావతంబు నెపంబున నిటకు, సారంగధరుఁడు వేఁజనుదెంచి నన్ను
గనుఁగొని యత్యంతకామవికార, మున మేనెఱుంగక ముదమునఁ బలికె
మొలకపుత్తడిబొమ్మ ముద్దులగుమ్మ, వలపుగొజ్జఁగిబంతి వన్నెలదొంతి
యామకేనుఁగగున్న యన్నులమిన్న, గోములనడుదీవి గుజ్జులేమావి

పూఁపవెన్నెలనిగ్గు పొగడపూమొగ్గ, కైపుమీరినసొమ్ము కడిఁదిరాకొమ్మ
సోయగంబులప్రోక సొగసులవాక, కాయజువిరిచిల్క కలికిరాచిల్క
నీరూపు నీయేపు నీముద్దుజూపు, నీరంగు నీయంగు నీమేల్ హొరంగు
నీయొప్పు నీచొప్పు నీజాణతనము, నేయన్నులకు నైన నిలనెన్నఁగలదె
వనిత నీకే జాలవలచితి నింక, ననవింటితులువ చే నలియంగనీక
నీకవుఁగిటఁగూర్చి నేడు నన్ బ్రోవు, చేకొను పుణ్యంబు చెలిమిఁ గైకొనుము
రాకేందువదన శారదమందహాస, కోకిలకలవాణి కుందాభరదన
మదమధువ్రతవేణి మలయజామోద, మృదుమధురసల్లాప మృగరాజమధ్య
పరిపక్వబింబోష్ఠి పల్లవపాణి, ధరనిభోజ్జ్వలకంఠి తారకానఖర
లికుచవక్షోజ నాళీకపత్రాక్షి, ముకురకపోల జాంబూనదగాత్రి
కుసుమకోమలి హేమకుట్మలనాస, బిసబాహువల్లరి పృథుతరజఘన
భుజగరోమావళి పులిననితంబ, గజరాజగామిని కచ్ఛపప్రపద
కార్ముకభ్రూవల్లి కరభోరుకాండ, నిర్మలాభోగతూణీరోరుజంఘ
శ్రీకారకర్ణసరిన్నిమ్ననాభి, కోకనదోల్లసత్కోమలచరణ
యనుచు నగ్గలపుమోహమునఁ బ్రార్థించు, చెనఁటిపైఁ గన్నెఱఁజేసి యిట్లంటి
నోరిదురాత్మ నాయొడయండు వనికి, దూరమేగుటెఱింగి తుళ్లునవచ్చి
పినతల్లియనక ముప్పిరిగొనుతమినిఁ, బెనఁగఁజూచెదు గ్రొవ్వుపెల్లున నహహ
మానంబు ప్రాణంబు మనుజేంద్రుసొమ్ము, గానెంచి మెలఁగువైఖరిదాన నేను
నీవంటితులువమానిసిఁ బొందఁగలనె, పోవు మూరకె కానిపోకలఁబోక
యనియదలించిన నడఁగక వాఁడు, ఘనతరకామాంధకారంబు దొట్టి
బలిమిఁ బైకొని బట్టి బాహులఁ బెట్టి, కులుకుగుబ్బలుం వాడికొనగోళ్ల వ్రచ్చి
కాఁగలపనియెల్లఁ గడతేర్చి పిదప, నేఁగె సన్నకసన్న నింకేమిచెప్ప
పొదలుముంజేకడంబున కద్దమేల, యిదె చూడుమంచుఁ బయ్యెదవాపి చూపి
కొమరుఁ డంటినవాఁడె కోడలనైతి, తమి నింక నీవంట ధర్మంబుగాదు
రతిసుఖంబులఁ దేల్చు రత్నాంగికడకు, క్షితితలాధీశ వేంచేయు మూరకయె
యీవిధమెల్ల నీకెఱిఁగించుదాక, నోవసుధాధీశ నోర్చితి నింక
ననుఁ జూడుమంచుఁ గ్రిస్సన ఱేనిచేతి, నునువాలు వెఱికి గొంతుకఁ జేర్ప నళికి
వనితకేల్ వట్టి యవ్వాల్ విడిపించు, కొని జననాథుఁ డక్కొమ్మ కిట్లనియె.
మెలఁతరో నాయాజ్ఞమీఱి నిన్నిట్లు, గలఁచిన కైలాటకానిఁ గుమారుఁ
డని మదిఁ గనికరం బరయక శిక్ష, యొనరించి నీమదియుడుకెల్లఁ దీర్తు

నాహా జగన్మోహనాంగి యిబ్భంగి, సాహసం బొనరింపఁజను నె నీకిపుడు
నాయట్టి భూలోకనాథునిఁ జెంది, తోయజానన యింత దుఃఖింప నేల
రాజుపట్టినయ్యింతి రంభయన్మాట, యీజగంబునఁ బెద్దలెన్నఁగా వినవె
నామహారాజ్యంబు నామణిద్రవ్య, హేమచామరహయానేకపాదికము
లెల్లను నీవెకావే పరికింప, చెల్లంబొ నీయాజ్ఞ చెల్లుటలేదె
ననబోఁడి నీవు గిన్కనుఁ గీడుబొదవ, నినుఁబాసి క్షణమైన నేనోర్వఁగలనె
వాఁడుచేసిన ద్రోహవర్తనంవాని, పొందియూర్చుగాక పొగలేల నీకు
వనజాక్షి ననుఁజూడు వగపెల్ల వీడు, మని యూరడిలఁబల్కి యపుడె శుద్ధాంత
మునకేఁగి యొకయీరమున మేనుజేర్చి, మొనయు చింతాభరంబున వ్రేగుచుండె.
అని నిరంతర సద్గుణావాలు పేర, ననవద్య దానవిద్యాలోలు పేర
శమన దుర్గగర్వాపశమనుని పేరఁ, గమనీయగోరాజగమనుని పేర
తరుణేందురేఖావతంసుని పేర, సరదైత్యకులతమోహంసుని పేర
సురవాహినీజటాజూటుని పేర, గురుతర శ్రుతికూటఘోటుని పేర
తపనీయశైల కోదండుని పేరఁ, దపనప్రతాపదోర్దండుని పేర
నగతనూజామనోనాథుని పేర, యుగపదాహ్వాత శత్రుయోధుని పేర
దూరితాఖిలఘోరదురితుని పేర, సాగపుణ్యోదయచరితుని పేర
సింధురాజినదివ్యచేలుని పేర, బంధురామరలోకపాలుని పేర
భుజగకులేంద్రవిభూషణు పేర, సుజనదరిత్రతాశోషణు పేరఁ
బ్రతిదిన కైలాసభవనుని పేర, నతితరాఖిల జగదవనుని పేరఁ
బురహరు పేర శంభుని పేర భక్త, వరదుని పేర సర్వజ్ఞుని పేరఁ
జిరతరమోక్షలక్ష్మీప్రదు పేరఁ, గరుణాత్ము పేర శంకరు పేర సుగుణ
మహితుఁ డంచిత కూచిమంచివంశాబ్ధి, తుహినభానుఁడు బుధస్తుతచరిత్రుండు
ఘనయశోన్వితుఁడు గంగనమంత్రిమౌళి, తనయుండు తిమ్మసత్కవి రచియించి
తమినిద్ద సారంగధరచరిత్రమున, నమరంగ నిది ప్రథమాశ్వాసమయ్యె.

శ్రీరస్తు.

సారంగధరచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

శ్రీకర గుణసార చిరశుభాకార, భీకరరిపుదూర పృథుతరోదార
కైలాసనిలయ శంకర మహాదేవ, నీలకంధర యీశ నిఖిలలోకేశ
యవధరింపుము వేడ్క నలరాజ రాజు, దవిలినవంత నంతటఁ గొల్వుకూట
మునకేఁగి మంత్రిల బుధుల దీర్పరుల, జనవరులఁ జుట్టల సంగడికాండ్రఁ
బనివడి రావించి భావంబులోన, నెనయుసంశయమున నించుకదడవు
చింతించి చెప్పక చెల్లదటంచు, నంతటఁ దమకుఁ జిత్రాంగి చెల్లమిగఁ
జెప్పిన తెఱఁగెల్లఁ జెప్పి మీరిప్పు, డిప్పని కేద్ది వాగెత్తఁగింపుఁ డనిన
వారలందఱుఁ దలల్ వంచి మాఱాడ, నేర కబ్బురపాటు నివ్వటిలంగఁ
గనవినరాని దుష్కర్మ మిదెట్టు, లనిన దోసముచెందుననుచు నొండొరుల
ముఖములు గనుఁగొంచు మొగిబహిర్దేశ, లిఖితచిత్రాకారలీలల నుండి
రందు నయార్ణవుం డనుమంత్రితిలకుఁ, డందఱువినంగ నిట్లనియె రాజునకు.
అవనీశ యిట్టిఘోరమగు పాతకంబు, దవిలివాకుత్రివ్వను దలపంగఁ గూడ
దేజాతులందు ముందేకథలందు, నేజగంబునఁ జూడ నిట్టి దుర్వృత్తి
పరువడి దననీటు పచరింపులోన, ...
దలఁచిన దొలుతటి తప్పౌనొకాదొ, జలజాక్షి యూరకే సవతియీరసముఁ
గైకొని చంపింపఁ గల్లలుగూర్చెఁ, గాక యిమ్మాట నిక్కంబేయటన్న
గలికిచే నదియెల్ల గట్టిగా మీరు, దెలుసుకొన్నదిగాదె తేటతెల్లమిగ
తులువలాదురుగదా దొరబిడ్డ నెందుఁ, బలుకు లేమిటి కింకఁ బనిదప్పె జొమ్మ
పండెనీసిరి చేటువాటిలెఁ గొలలు, నిండె నింటఁ గులంబు నీరుగావలసె
తలకొనె నపకీర్తి తప్పె ధర్మంబు, తలవంపులయ్యె నందఱిలోనఁ జాల
చులుకనైతోఁచె నివ్వొచ్చె దొరతనము, పలచనయ్యెను వాసి పరిజ్ఞలడంగెఁ

౨౬౦౫౬
౨౫-౩-౫౩

గావున గొడుగక కనికరపడక, భూవర పినతల్లిఁ బొదవిన ఖలునిఁ
గొడుకింతయును లేక ఘోరవ్రణంబుఁ, గదిసిన యంగభాగంబును బోలె
ఖండించి తేజంబుఁగను మిట్టుగాక, దండించి పోఁదోలఁదలఁచితివేని
కడుజబ్బుపడుఁజుమ్ము కార్యంబులెల్ల, నిడుమ లంతంతకు నెడపక పొడవు
ననవిని మతిమంతుఁ డనుమంత్రితిలకుఁ, డనుపమనయశాలి యప్పుడిట్లనియె.
జననాథ యిదిశాస్త్రసమ్మతిగాదు, ధనము బోయిన మనస్తాపంబొదవిన
దనయింటఁ గానివర్తనమొకకైన, ఘనులకు వెలిసేయఁగాదండ్రు బుధులు
పినతల్లులిండ్లకుఁ బృథివి నెందైనఁ, జనవునఁ గొడుకులు చనుటేమితప్పు
తమతప్పు మగవారితలఁబెట్టి యుండ, గమున బొంకులుపల్కి కారింపఁజూతు
రతివల డెందంబులరసి కన్గొనఁగ, క్షితిలోన నేరికిఁ జెల్లదు సుమ్ము
మరినుంచుటొక్కటి మరియాడుటొకటి, కదిసియొనర్చుటొక్కటి తొయ్యలులకు
కపటంబెకాని నిక్కంబింత లేదు, చపలనేత్రల నమ్మఁజనదు నృపాల
తనయునినైన సోదరునైన మఱియు, జనకునినైన ... ...
తిలకించిచూచుచోఁ దెఱవలకెల్ల, జిలజిల మరునిల్లు ... ...
హరితోడ ద్రౌపది యాడదా మున్ను, పరికింపనటులె యిప్పుడఁతియు నతని
గొనబుగన్గొని పొందుఁగోరిన నియ్య, కొనక వచ్చుటఁజేసి కొఱకొఱపూనె
ఖండింపఁదలఁచి యీకల్లపుట్టించె, నొండెద్దియును గాదహా వివరింప
నొండునొండై మెఱుంగ కుందదుగోల, బందుసేయదలంచె పడఁతియిట్లాడె.
నింతియెకాని యదింతియెకాని, వింత యింతయు లేదు వినువానివలన
సారంగధర కృపాసంజ్ఞాతుఁడైన, సారంగధరుఁ డిట్టిజాడలవాఁడె
నెలఁదిబొంకుట గోడవేసినయిట్లు, ... మగబొంకు దడిగట్టినట్లు
ననుమాట మును పెద్దలాడంగ వినవె, తనయునివలన నేతప్పును లేదు
వనితమాటలు వినివలపొఱఁ గన్న, తనయునిఁ జంపింపఁదలఁచెద వేని
కైకమాటకు రాముఁ గానలకనిచి, శోకార్తిచేఁ జాలనుగ్రిక్కిన పంక్తి
రథుని తెఱంగున రాజేంద్ర నీవు, పృథుశోకములపాల భీతిలెదు సుమ్ము
నావిని పెద్దలందఱు మతిమంతు, నావినీతికి మెచ్చి యవునవు ననిరి
కార్యనిశ్చయబుద్ధి గలుఁగక భూప, వర్యుఁ డూరకె తలవంచుకయున్న
నారసికాగ్రణి యనుమానసరణి. యారసి నీతిజ్ఞుఁ డనుమంత్రి పలికె
మనుజవల్లభ మతిమంతుని బుద్ధి, వినఁదగుఁగాని ... యేల వలదు
ననబోఁడిమాటలు నమ్మికచేసి, తనయుని వధియింప ధర్మంబుగాదు

తగువారిఁ బనిచి యాకనినడిగింపు, మగపడుఁ దద్విధంబంతయు నప్పుడు
మాటలవరుసవెంబడినె కర్జంబు, తేటతెల్లంబుగాఁ దెలియంగవచ్చు
దుడుకుచేసితివేని దోసంబు వోరలు, చెడుఁబ్రయోజనమెల్ల సిద్ధంబునమ్మ
నావుఁడు వసుమతీనాయకుఁ డటులె, వేవేగఁ దద్దయు వెరవరులైన
ప్రెగ్గడలఁ బనిచిన బిఱబిఱ వారు, జగతీవరాత్మజు సమ్ముఖంబునకుఁ
జనిన నాతఁడు గుండెఝల్లని వారిఁ, గనుఁగొని యడలుచు గద్గదకంఠుఁ
డైపల్కె నిపుడు మీరందఱు నిచటి, కేపని యెదలనూహించి వచ్చితిరి
తెలియఁజెప్పుఁడటన్న దిగ్గనవారు, పలికిరిట్లు పాణిపద్మముల్ మొగిచి
నరనాథతనయ నిన్న విభుఁడు వేట, కరిగినచో నీవు హాళిఁ జిత్రాంగి
లోగిలిఁజొచ్చి యాలోలాక్షి హర్మ్యాల, లోగివరాసక్తి లోగిలిగొనఁగ
నతిమతికేలికి నర్థించుటయును, తెఱవ యించుకయైనఁ దెఱవిడకున్న
సారసశరశరాసారసంఘాత, భూరివ్యథాపరాభూతుఁడవగుచు
బలిమి కౌఁగిటఁబట్టి బాములఁబెట్టి, తొలఁగినచ్చితటంచుఁ దొయ్యలి దొరకు
వెఱగుమీఱఁగ విన్నవించిన నతఁడు, కొఱకొఱతోడ నిన్నోమకని యనక
సమయింపఁబూని నిజంబుఁ గల్లయును గ్రమమెప్పు నిన్నడుగఁ బంచెనమ్మ
కలచందమెల్ల నిక్కంబుగ మాకు, దెలియఁజెప్పుమటన్న ధృతిచెడి యోన
మశ్రివాయ చలంబుమానక యెంత, దుశ్శీలమున కిత్తి దొరకొనెనంచు
శ్రుతియుగళంబు మూసికొనియె కొమరుఁ, డతిమృదూక్తుల నిట్లనియెవారలకు.
వినుఁడయ్యలార నావిన్నపం బిపుడు, జనపతి వేటకుఁ జన్నపిమ్మటను
నాతోడిరాజనందను లెందఱొచ్చి, ప్రీతినాటలకునై పిలిచిన నరిగి
బారావతంబులఁ బందెంబునరసి, తారాపథమునకుఁ దమకంబుతోడ
నెగయనైచిన దద్ద యేపున నేఁగి, మగుడక నాచేతి మతకరిపులుగు
చిత్రాంగి నగరుఁజొచ్చిన నప్పుడోజ, పత్రాక్షి యాపుల్గుఁబట్టి దాచుటయుఁ
పినతల్లియని మదిఁ బెద్దయునమ్మి, చనువున నచటికిఁ జనిననయ్యమ్మ
వలపాఱ నన్నుఁజూచి వలరాచపనికిఁ, బిలిచినఁ గాదని పెనఁగినచ్చుటయు
నాతప్పు నీమీఁద నట్టొనరించి, జేతులఁ గాళ్ళను జెలపింతుననుచు
కినుకతోఁబలికిన గిజగిజలాడు, కొనుచు నింటికివచ్చి కొంకుచునుంటి
తల్లి నాపైనట్టి తప్పిడినపుడు, చెల్లించి విభుఁడది చెవిఁబెట్టినపుడు
నేనెఱుంగనటంచు నేమనుముల్ పలుక, మానిపోవునె రిత్తమాట లేమిటికి
తెఱవమాటలకు ధాత్రీవిభుఁ డలిగి, యరుగఁబంచిన నేమి యనఁగలవాఁడ

భూతలేశ్వరుఁడ నన్ బ్రోచు దైవంబు, మాతల్లి రత్నాంగి మారు చిత్రాంగి
యని డెందమున ననయంబు భావింతు, వినుఁ డిందులకుఁ బరద్వేషి యెసాక్షి
జగతీతలం బెల్ల శాసించు రాజు, తగవుదప్పక ధర్మతత్పరుం డగుచు
తిరమొప్ప దేవభూదేవతాగ్రమునఁ, బరిశోధనము చేసి పట్టి గట్టిగను
తప్పు గల్గినచోట దండించుమనుఁడు, తప్పక శుభములు దలకొను ననుఁడు
దిటముగా మఱల నత్తైలనెయ్యడిగి, పటుగతి నిజమెల్లఁ బరికింపుమనుఁడు
పొందు మీరని వస్త్రభూషణావళులు, దండుగా నొసఁగి పుత్తెంచిన వారు
ధరణీశుకడ కేఁగి తమకు సారంగ, ధరుఁడు జెప్పినరీతి తప్పకఁ జెప్పి
యధిప కుమారునం దరమరదలఁచి, వధియింపఁగూడ దవ్వనిశనే మఱల
గట్టిగా బెదరించి కల్లయు నిజముఁ, బట్టఁబోలునటన్న పార్థివేశ్వరుఁడు
మంచిది మీ రన్నమాట చొప్పనవె, కొంచక మతియు నక్కొమకుఁ దెలుసు
కొందము రండని గొబ్బున వారి, నంద ఱెదుర్కొని యటకేఁగుటయును.
కనుఁగొని చిత్రాంగి గద్దియడిగ్గి, కనుదోయి కొనల వెక్కసముగఁ జాలు
కొను వేడికన్నీరు గోళ్ల మీటుచును, తనువ్రణాంక ముగ్ధయుఁ బోలె మేలి
ముసుఁగు చక్కఁగఁ దాల్చి, మోమరవంచి, పసిఁడికంబము నీడ బాగుగ నిలిచి
యున్నఁ గన్గొని పెద్దలుమ్మడి నప్పు, డన్నిలవేణి కిట్లని వచియించి
రమ్మరో నిన్న మీ యండకుఁ బారు, వమ్మ నెపంబున వచ్చి పోయగను
దైవార సారంగధరుఁడు కామార్తి, ...
... ... జేయ వే మిమునంటి చెయినట్టి దుండ
గము చేసి నీరాజుగారితో మీర, లమితాగ్రహస్ఫూర్తి నాడితి రనుచు
కినుకతోఁ బతి వానికేవకు మమ్మఁ, బనిచిన నేఁగి యేర్పాటుగాఁ దెలిపి
వచ్చితిమనుచుఁ దద్వాక్యముల్ పూస గ్రుచ్చినరీతి నక్కొమ్మకుఁ దెలిపి
వనిత యక్కొమరునివలన దోసంబుఁ, గనుఁగొన నింతయుఁ గనరాదు నీవు
నిజముగా విప్రసన్నిధి నున్నమాట, గజిబిజి సేయక గట్టిగాఁ బల్కు
దబ్బరలాడిన దైవంబు నిన్ను, గొబ్బున నిడుమలఁ గుడిపింపుఁ జుమ్ము
కొమరునిపై పట్టి గొడవలు బెట్టి, సమయింపఁదలఁచుట చనదు ...
... యతో ధర్మస్తతో జయం బనియు, తలఁచి చూడఁగ నానృతాత్పాతకంప
రమ్మనియును బల్కుక్రమములు విననె, కొమ్మరో నీవు గన్గొనని శాస్త్రములఁ
గలవె యటన్న నక్కలికి లోనులికి, యలుకమీరఁగ వసంతాగమారంభ
లలితరసాల పల్లవరసాస్వాద, కలనాకపాయిత కంఠసోత్కంఠ

కలకంఠకులవధూకాకలీధ్వనులు, నెలుగెత్తి యేడ్చుచు నృపున కిట్లనియెం.
ఓరాజ నన్నింత యుడికింపనేల, గారాబుకొమరునిఁ గాదనలేక
యూరెల్లఁగూర్చి యనూ రట్టుసేయ, మేరయె వంతల మిడికెడుదాని
తలవంపులయ్యె నందఱిలోను సిగ్గు, దొలఁగె మానంబెల్ల ధూళివడంగె
మానహీనంబైన మానిని బ్రతుకు, మానవేశ్వర యంతమాత్ర మూహింపు
చెల్లంబో నేడు నాచెంత నీకింత, యెల్లిదమైతోఁచె యిటులఁ బల్కెదరు
కతకుకాళ్లను మఱి కడవకుఁ జెవులు, నతకఁ జూచెద వింక నందఱిలోన
గన్నులు చల్లఁగాఁ గనుఁగొను మిప్పుడు, పన్నుగా మఱియొక్కపాలి యటంచు
గన్యాన కరిమురిఁ గాల్పదరిస్సైచును, గయ్యాళి పయ్యెదఁ గడకొత్తివైచి
పురిగిల్లుగ్రిమ్మడు పొగడు సిబ్బెంపు, వలిగుబ్బగవమీఁది వ్రయ్యలు జూపె
చూపిన దలలువంచుకొని యందఱును, హాపరమేశ్వరాయంచు నున్నంత
నిదియును దబ్బరయే చూడుఁడంచు, ముదిత దుప్పటిఁ దెచ్చి ముందఱఁ బెట్టి
యరయంగ నివ్వల్వ యతనిదో నాదొ, వెఱవొప్ప మీరెల్ల వివరించి చెప్పుఁ
డనుటయు నిఁక సంశయంబేల రండు, పనిలేదు తడయ నిప్పని కని నృపుఁడు
గొబ్బున నారిఁ దోడ్కొని సభకేఁగి, ప్రబ్బిడుకినుకతోఁ బ్రాజ్ఞులనెల్లఁ
బిలిపించి బలిమిమై పినతల్లిఁ గవయు, ఖలుని నేక్రియ శాస్తి గావింపవలయుఁ
దెలియఁ బల్కుఁడటన్న ధీమంతులెల్లఁ, బలికి రిట్లని మహీపతి యిట్టిఖలునఁ
బట్టి నట్టనవిలోపల మొఱయిడఁగఁ, గట్టి చేతులుకాళ్లు ఖండింపవలయు
ననివిన్నవించిన నట్లకావింపుఁ, డని యారెకులఁబిల్చి యానతి మొసఁగి
భూమివల్లభుఁ డంతిపురము సొత్తెంచి, వేమఱు దొసఁగుల వేఁగుచునుండె.
ఆయెడ ద్రోహులరాలైన జిత్రాంగిఁ, బాయక కన్గొన్న పాపంబు దొలఁగ
స్నానంబొనర్పఁ గ్రిన్ననఁ జేగెననఁగఁ, బూనిపశ్చిమమహాంబుధిఁ గ్రుంగె నినుఁడు
తగవుమాలి కుమారు దండింపఁగోరె, జగతీశుఁ డిదియెంతసాహసం బనుచుఁ
గనవచ్చు ఖేచరాంగనల మేచాయ, లన సంజకెంజాయ లలరారె మింట
కామాంధుఁడై కన్నుఁగానక భోగ, కామినికై పుత్రు ఖండింపఁదలఁచె
జననాథు నపకీర్తి జగములనిండె, ననఁ జీఁకటులుపర్వె నఖిలదిక్కులను
జెలిని గట్టిగ బాసచేయించి నిజము, తెలియకఁ గొమరు బాధింపరాదనుచు
ననిమిషుల్ మిను వెచ్చనందిడ్డ నిప్పు, తునెలన రిక్కలుదోఁచె నభమున
తన పేరివాఁడును దనవంశకరుఁడుఁ, దనుబోలు భువనసుందరుఁడును నైన
సారంగధరుని దునుచఁదలంచె దోస, కారియై నృపుఁడని ఘనతరక్రోధ

రసపూరితాస్యకై రవదోఁచెననఁగ, సొసఁగఁ దూరుపుదెసఁ బొడమెఁ జందుఁడు
క్రూరతఁ జిత్రాంగి కొడుకుఁ జంపింపఁ గోరెఁబో దనచేతఁ గోరంతయైన
గననేరననుచు నగ్గలముగఁ బేరు, కొని నభోవాణి పక్కున నవ్వెననఁగ
జిడిపిచానలకెల్లఁ జేటౌనఁగూర్చి, గడితమై జగమెల్లఁగప్పె వెన్నెలలు
తనమాట చెల్లెనిత్తఱినని యుబ్బి, కనుఁగొని చిత్రాంగికన్నులఁ బోలి
కలువలు దొగలు చెంగలువలు నల్ల, గలువలు వికసించెఁ గమలాకరముల
రూఢిమై దోషాకరుం డగు రాజుఁ, జూడరాదని వీఁగుచొప్పునఁ బద్మ
నీసతి వదనమెత్తె మోడ్చుకొనియె, వేసరె చక్రముల్ వెతల బిట్టుఱలె
నపుడ రేకులు మహోగ్రాక్షముల్ నిగుడ, విపరీతగతి బయల్వెడలి వాటింపు
నడునెత్తిసికలు గీర్వాణముల్ నలువ, ముడివడులె డెందకామ్మలున మొసంగ్లు
కురుచదుడ్డులు రాగికోరమీసములు, గొరకయీటెలు గండ్రగొడ్డండ్లు వంక
కత్తులు మొలనీలికాసెలు పేప, బెత్తులు నురెలు ముప్పిరితాళ్లు నల్ల
గొంగడులునుగల్గి గొర...బఱచి, పొంగుచు నరనాథుపుత్రుతో నగరు
జొచ్చిన వారలఁజూచి యక్కొమరుఁ, డచ్చెరుపాటూని హాయని సోలి
నిప్పుతొక్కినరీతి నిగ్గైబడ్డ, చొప్పున వెతలనూర్చుచుఁ దనలోన
కటకట చలపట్టి కట్టడియగుచుఁ, గుటిలతఁ దల్లియిగ్గోడనఁ జేర్చుటకు
తండ్రియు నిక్కైనదయలేక యిట్టి, వేండ్రపుఁ బనికెట్లు వీఁగకనిలిచె
తగుమంత్రులును నీకుఁదగ దిదియనక, పగవారివలెఁజూచె బాల్యశిరహహ
ధర్మమించుకయైన ధరణిపై లేక, నిర్మూలమగుట గాన్పించె నళ్లైన
మోసంబుఁజెందక ముందుముందుగను. హాసి యొచ్చటికైనఁ బరతెంచుచుడిఁగి
ప్రాణంబుగలిగిన బలుసాకులైన, షోణినేఁబుకతిని భువినుండనమ్మ
ననుఱెటఱింగియు నేఁడహాహ చేఁజిక్కి, బోనుపుదూలెడు పిట్టపోలిక నుంటి
పూనినకర్మంబు పొదివి యెందైన, బోనిచ్చునే వెఱ్ఱిపోకలు గాక
కర్మంబు దిప్పినకిరణి దిమ్మగకఁ, బేర్మితో విధికైన బ్రిదిలిపోఁజను నె
పరికింప నాకిఁక పార్వతీవిభుఁడె, దరిగాక యన్యులెంతటివార లనుచు
దిటముఁగైకొనియున్న దివిరియక్కొమరు, నటచూచి తలవరు లడలుచు డాసి
వతిచేసి రాజునానతి యెఱింగించి, యాతనిరథోత్కర్మక యానవాల్ చూపి
సిగపట్టి పెడమర్లచేతులు దిగిచి, బిగఁగట్టి లేజింకపిల్లను బొదలి
కొని పారుతెంచు కుర్కురములకరణిఁ, గొనిపోయి పురిచెంతఁ గూర్చుండఁబెట్టి
వడుఁకేయి వనిలోన నఱకుదమనుచు, గడఁకతో వలగొని కాముక యుండి

ఈవార్త వీనులనాలించి దద్ద, ఱెవ్వడి మూర్ఛమునింగి రత్నాంగి
మెల్లన తెలివొంది మిడుకుచు లేచి, తల్లడంబున గుండె దడదడలాడ
పెదవులుదడుపుచు పెంపెల్లఁ దూలి, వదనారవిందంబు వన్నియదఱుఁగఁ
జాలి డెందములోనఁ జాలపెంపొంద, వాలుఁగన్నులనీరు వరదలై పాఱ
నడుగులు దడఁబడ హారముల్ వీడ, తొడవులుఁపడల పెందురుము జీరాడ
గడగడ నసమలేఁగొను వడంక, నుడుఁగక బడిబడి నూర్పులునిగుడ
హాకుమార మనోభవాంచితాకార, నీకిట్టి నేడ్పాటు నేడు వాటిలెనె
యనుచు నత్యంతశోకాక్రాంత యగుచు, జననాథుపాలికిఁ జని యిట్లులనియె.
ధరణీశ నేడు నాతనయరత్నమును, నిరుపమసౌందర్యనిధిఁ జంపనేల
మేలాలుపచరించు మేలాలు మదిని, గీలించుకొని చేడుగీలించుకైన
నరయనేఱక చిక్కి యక్కటా పెక్కు, వెరవులవును గొడ్డు వీఁగికన్నట్టి
కొమరుని సురపుణ్యగుణపయోనిధిని, విమలాత్ము సురుముగావింపఁ బూనుదురె
పుడమిలో మునుదొరలో భోగకామినుల, నిడుకొన్నవారు లేరే వారలెందుఁ
దొడవులుఁ జీరెలుఁ దొడుకులు నూళ్లు, విడిముడియును గంధవీటికాదులును
కడునొసంగిరి గాక కట్టడులగుచుఁ, గొడుకులఁ బోకార్చుకొనిరె యీరీతి
పురహరువరమునఁ బుట్టినవాఁడు, పరసతీవిముఖుఁడై పరగెడువాఁడు
చెల్లఁబో యితఁడెట్లు చెనఁటియై సవతి, తల్లితోఁ బెనఁగొనఁదలఁచె డెందమున
పినతల్లులిండ్లకుఁ బృథివిసింహైనఁ, జనువున గొడుకులు చనుటనేరంబె
చూపోపఁజాల కిజ్జూటుకత్తియయె, పాపనిపై నట్టిపాపంబుఁ గట్టె
కామాంధుఁడవుగాన కానక నీవు, ప్రేమమీఁడెడు కన్నబిడ్డనిమీఁగ
క్షితిలోనఁ జేతనాచేతనజ్ఞాన, మతికాముకుల కొందు నాత్మలోఁగలదె
తరుణిపెట్టినమందు తలకెక్కి యందు, నిరవుగా నీయొడలెఱుఁగవు నీవు
పొలఁతిమాటకుఁ బుత్త్రుఁ బొలయించెదేని, పలుతెఱంగుల శపింపరె నిన్ను జనులు
నిందయుఁ బాపంబు నిజకులాత్యయముఁ, జెందదేటికి సాహసించి యిభ్భంగి
సకలదిగంతరాజద్రాజసంస, దకలంకలీలానిరంతరోల్లసిత
సితకీర్తిచంద్రికాంచితుఁడవై వినఁగ, గతినొప్పు నీవివేకం బెందువోయె
వనిత లేఁబడివేలు వత్తురు గాని, తనయుఁడు గల్గుటెంతయు దుర్లభంబు
వలువదిప్పని మహీవర నాదుమనవి, తలఁపుననిడి వేగ తనయుని మనుపు
కాకున్న నొకకొంత కాకుచేయించి, కాఁక మున్మున్ను పొరిలుగడపి పుత్తెంచు
కొడుకును నేనును కోడలుంగూడి, పుడమి నెచ్చటనైనఁ బోయియుండెదము

చాలించుపంతంబు సైరించుతప్పు, చాలు మాకీభూమిసామ్రాజ్యపదవి
యనివేడుకొనిన రత్నాంగిఁ దలంచి, మనుజేశుఁ డేమియు మాటాడకుండె.
అటులున్నఁ జూచి రత్నాంగి డెందమునఁ, గటకటంబడి యహో కార్యంబుదప్పె
దిటముగా పిడుగు మొత్తినరీతి నితఁడు, కటికెతనంబూని కదలకున్నాఁడు
దరియెవ్వరింక నిత్తరి నిదిమాన్ప, హరహర కఠినాత్ము లధిపతు లెన్న
తనయునినైన సోదరునైన బంధు, జనునైన దనుగన్న జనకునినైన
మానక రాజ్యాభిమానంబు పూని, మానవేశాధముల్ మడియింపుచుందురు
భువిలోన రాజ్యాంతమున నరకంబు, ధ్రువమని స్మృతులు పొందుగఁబల్కఁగాదె
కాపట్య మధికంబు కనికరంబిల్లె, కోపమెక్కువ శాంతగుణము కొఱంత
చాంచల్యమరవు హింసాబుద్ధిఘనము, వంచకత్వము పెల్లు వర్తనల్ సున్న
చలముదట్టము సత్యశౌచముల్ కల్ల, నిలుకడనాస్తి దుర్నీతిగాటంబు
పరధనాపేక్ష నిబ్బరము ధీయిట్టి, ధరణీశ్వరుల కేటి ధర్మమార్గములు
కొడుకు నెట్లు ప్రోచుకొనుటకై యెగ్గు, పడక చిత్రాంగినె ప్రార్థించుటొప్పు
కార్యార్థికుతో గర్వమటంచు, నార్యులు దఱుచుగా నందురుగాదె
యనుచు సయ్యన నగ్గయాళిపాలిటికిఁ, జని వినయంబుమించఁగ నోరిఁబలికె
సఖియరో చిత్రాంగి సారంగధరుఁడు, ప్రకటింప నీముద్దుపట్టియు కాదె
పాపనిపై యింతపంతంబుఁ బట్టి, కోపించి దండింపఁగూడునె నీకు
తనయుఁ డొకానొకవేళ తప్పుచేసినను, కినిసి తల్లులువారిఁ గెడపఁబూనుదురె
పినతల్లి వేదనో పినతల్లియనుచుఁ, జనవున నతఁడు నీసమ్ముఖమ్మునకు
బోడఁగనవచ్చిన బూమెలుపన్ని, కడురిత్త దోసఁగులు గట్టనాయంబె
తలఁపంగ నొకమహీధవు పట్టఁబట్టి, నెలఁత నీవొకటియు నేనొక్కటియునె
సవతిబిడ్డనుబట్టి చంపించెననుచు, భువనంబులో నిందబొందుట మేలె
హంసగామిని లెస్స యాత్మఁజింతించు, హింసకన్నను బాప మెందునుగల్గ
దీరసం బెదలోననిడక యివ్వేళ, గారాపుకొమరునిఁ గాచిరక్షించు
మని వేడుకొన నది యాకులతాడి, యనువున మోఁగుచు నాపె కిట్లనియె.
సరిసరి యోబళా చాలుచాల్ మేలు, దొరసానివని నీటువారలఁ బల్కెదవు
రాచబిడ్డఁడనుచు రమణి నీతనయుఁ, డెంచి తా మగనాళ్ల యిండ్లెల్లదూరి
క్రొవ్వున బలిమిఁగైకొని సిగ్గుగొన్న, నవ్వుచు గొదికి మిన్నకయుండవలెనె
కొమరుండు దెరువాట్లు గొట్టుచున్న, దమితోడ జనకుండు తగవులుచెప్పు
నన్నట్లు తనయుని యాగడాల్ గ్రమ్మ, తిన్నఁగా చక్కట్లు దిద్దఁజూచెదవు

సింగారములకుప్ప చెలియ నీకొడుకని, రంగారుచునుబెక్కు రత్నాభరణము
కర్మము మెప్ప నోరుల నేరము తెంపుశ్రీగాని. తమలిప్పుతెంచుట కని చెప్పకైన
ననుపమగుణశాలి ననుకొనుగాని. కన కొంగ కేయుదు కొంగొనరకొనగా
జగమునండగిడనజాలు తనూజుఁ. వగవని యూరక వని మొదవోంటి
పాలంతిరో తమపల్లె పులిపిల్లయనుచుఁ, ఇలుకరుకే మొట్టి పామును వైన
పాపనిదునుమటి పాపముంచనెదు, కోపున దద్దితైకొనుట దద్దుంచె
కొడుకు నేరము లెన్నుకొనక నీవహహా, యనుకుమారుని కన్నె వనకన్నె నవు
హాహమ్మ కొఱగానిపోకలు మాని, నీపెద్దరము మెల్ల నేఁడు గాడిదెను
వనియదల్పుచు తూలనాడిన మిగుల, బోనకు వెలవెలబోవుచుఁ గమిచ్చ
దరికొని రగల తత్తరుపాటునంగఁ, బుగపురంబొక్కుచుఁ బోడిమి డీలు
పడ నావదాగిన పసరంబుపాడ్పై, నడలుచు నాదబుద్ధ్యాగ మిన్ను విరిగి
మీఁదఁబడ్డటుల నేమి దుఃపోఁచ కటటఁ, నాడని తొలంగి యుక్కుమనా మురాళ్లి
పరిచారికలు వెంట బలసి యేతేర, నరగుచుఁ గొడుకున్న చక్కటి కేగి
చిగురుటాకులఁబోలు చేయునిమడల, మొగిముందలయును మోముసు మోదుకొనుచు
ముంగురుల్ చెదరి నెమ్మొగమెల్లఁ గప్ప, రంగైన రత్నహారములు చిందాడ
గనుఁగవబాష్పముల్ కాల్వలై పారలఁ, దనయుని పొదవి తద్దయు జాలిమీర
కోరియామనిగండుగోయిలగొల్చు, తీయని యెలుఁగెత్తి తెగడెమ్మనొనగ
హా కుమార జగన్నుతామలాకార, శ్రీకరగుణసార సింధుగంభీర
నలినబాంధవతేజ నవ్యమనోజ, చరిత్రశత్రుసమాజ సతతనిర్వ్యాజ
జలరుహదళనేత్ర జననుతిపాత్ర, విలసితచారిత్ర విబుధేంద్రమిత్ర
భూరిబలోద్దామ భూపలలామ, సారయశస్తోమ జగదభిరామ
లోకసంస్తుత్యశీలుఁడ | వనఁదగిన, నీకిట్టి పెనువంత నేఁడు వాటిలెనె
మునుకొని పెక్కునోములు నోమి నోమి, పానుపారనెల్లవేల్పులఁ గొల్చికొల్చి
నెలలు తొమ్మిదియును నిండార మోచి, కులదీపకుఁడవని కోరికన్నట్టి
పుత్రరత్నమ పెనుభూతమైనట్టి, చిత్రాంగికిపు డెఱఁజేసితి నిన్ను
నాముద్దుకుఱ్ఱఁడ ననుఁగన్నతండ్రి, నీమోముఁ గనలేక నేనెటులోర్తు
కడలేని పుత్రశోకపయోధి నెట్లు, గడతు నెవ్వారుదిక్కుగలరిఁక నాకు
తండ్రి యియ్యార్తిఁగుందఁగ ముందదేమొ, చంద్రనిభ్పులి పూజనలేకితి నాకు
దైవంబు నిన్నింత తప్పనీక్షించి, నీవంటికొమరుని నేఁడు వోవిడునె
తలఁచిన నారెముద్దనె యుండుననుచుఁ, గలుకుచు బుధులు పల్కుదు రంతెగాక

చెల్లంబో కటకట శివుఁడును నేఁడు, కల్లరియై నిన్ను గావలేఁడయ్యె
బాపురే దైవంబు పాపకర్ములకు, దాపగు ననుమాట తథ్యమైతోఁచె
సత్యంబుపదడయ్యె సమసెధర్మంబు, నిత్యమయ్యెనుకల్ల గెలిచెపాపంబు
దైవంబుగురిదప్పె తప్పెకర్జంబు, భూవల్లభునిబుద్ధి పూరిమెసంగె
మునునోమినట్టి నోములబలంబిట్లు, లనుభవింపఁగనయ్యె నయ్యయో దీని
కేమిసేయుదు నింక నెవ్వారినందు, నేమిఁట యివ్వేత యెడఁబాపుకొందు
కొడుకు నాకంటె నెక్కుడుగఁ జిత్రాంగి, కడమాతృభావంబుగా నెన్నుకొనక
దుడుకుచేసితివి తుందుడుకయ్యె నీతి, యెడలని నీబుద్ధి యెక్కడబోయె
పరధన పరవధూ పరమనస్కులకు, పరికింప నిహమును బరమును గలదె
యని విలపించుచు యవనిపైఁ బొరలు, కొనుచు పెంధూళిబ్రుంగుచు దూపగొనుచు
సొమ్మవోవుచుఁ దేరిచూచుచు లేచి, యుమ్మలింపుచు వెచ్చనూర్చుచున్న
జనని నూరార్చుచు సారంగధరుఁడు, వినయంబుదైవార వెసనిట్టులనియె.
అమ్మరో చిత్రాంగినరయక ప్రిత్య, హమ్మ నీమారుగా నాత్మలోఁదలఁతు
నయ్యమననుఁ జూచి యతిమనోజార్తి, నయ్యమ్మయనుచు డాయఁగ రాఁగ బెనఁగి
కాదనివచ్చిన గాకచే నులికి, మేదినీశ్వరున కేమియు విన్నవింప
నోజమాలిన రాజయో తునిమింపఁ, గాఁజూచి పెద్దలు గాదనరైరి
యింతియకాని మఱేమియు నెఱుఁగ, నంతకంతకుఁడె తథ్యంబొప్ప నెఱుఁగు
నిలఁ బురాకృతకర్మ మిట్టువలెఁ గుడువ, వలసెఁబో దీనికి వగవనేమిటికి
పాయని సుతశోకపారవశ్యమున, నాయమ్మ నీవుండ నాయమ్మటంచు
నిలువాసి సభకురా నెట్లువోసంగు, వలువ దూరకపొమ్మ వంతనువీడు
నాయనుంగులనెల్ల నాయట్ల చూడు, మేయెడ పతిభక్తి యెడలకయుండు
చిత్రాంగిపైఁ గిన్కసేయకు మిగుల, మైత్రివాటింపు మేమరకు ధర్మంబు
నృపతిఁ బోనాడకు నీతిపోవిడకు, మెపుడు నాకైకస్తి యెదలోన నిడకు
మనుచు కేల్గవమోడ్చి యడుగుల కొరగి, కనుదోయి నశ్రులు గ్రమ్మఁబల్కుటయు
హాయని ... ... పాయనివెతలఁ బాల్పడిలేచి కొడుకు
గ్రుచ్చి కవుంగిటఁగూర్చి దీవించి, వెచ్చనూర్చుచు బాష్పవిహ్వాల యగుచు
చెక్కులుముద్దాడి శిరము మూర్కొనుచు, నక్కుమారుఁ దలార్ల కప్పనజేసి
తొలఁగిపోవుచుఁ గాళ్లు తొట్రుపడంగ, నిలిచిచూచుచుఁ దూలి నేలవ్రాలుచును
కేప్రుం ... ..., భూపరియడలు ... యడంగి
యెట్టకేల కనూనయించి చేడియలు, పట్టియాడ్చుకపోవఁ బడఁతియల్ చేరి

ద్వితీయాశ్వాసము.

కొడుకువైఖరు లెన్నుకొనుచు శోకాబ్ధి, నెడపక మునుఁగుచు నీఁదుచు నుండె
నగరరక్షకు లంత నడురేయియైన, దగకుమారుకు బంధముల వదల్చి
చెదరినకురులు వాసిగ సిగవైచి, కుదురుగా మొగలిరేకులు నిండదుకిమి
నొసల కస్తురిబొట్టు నునుపారఁ బెట్టి, కొసరువెట్టక మేనఁ గుంకుమంబలఁది
యలరుసంపఁగిదండ యరుతఁగీలించి, పొలుపార తొడవులొప్పఁగ బొందుపఱచి
క్రొవ్వాడికత్తు లొక్కటత్రిప్పుకొనుచు, క్రొవ్వార నతనిఁదోడ్కొని యటతరలి
వటపటీరరసాలవానీరసాల, పటకుటజాంకోలపనసతక్కోల.
తాలతూలతమాలతతకృతమాల, మాలతీకురవకామలకహింతాల
మాలూరపురపిచుమందమందార, గాలవారలకర్ణికారభండీర
నారికేళాశోకనాగపున్నాగ, నారగలుంగచందనకుందపూగ
జంబూకదంబకాశ్వత్థకపిత్థ, జంబీరపాటలిచంపకాచ్చోట
కరవీరకేతకీకదళీలవంగ, సరలకీచకముఖక్ష్మారుహాన్వితము
శరభసైరిభఖడ్గశల్యభల్లూక, కరిశశగంధర్వగండభేరుండ
రురుకురంగసృగాలగోతకవ్యాఘ్ర, హరిణగోలాంగూలహర్యక్షగవయ
సృమరశంబరకోకచీనగోకర్ణ, చమరరోహిషతరక్షుస్తబ్ధరోమ
రామభుజంగమార్జారాదినిఖిల, భీమవన్యమృగేంద్రబృందసంకులము
క్రికరధార్వ్యాఘాటకంకధూమ్రాట, బకచకోరకకోకపరభృతోలూక
కాకగృధ్రమయూరకలరవకీర, కాకోలహారితగరుడకపోత
కుకుభభరద్వాజకుక్కుటసారంగ, కృకవాకుటిట్టిభకృజ్మరాశాది
వివిధగరుదద్రిధవిసరవిచిత్ర, రవనిరంతరసమాక్రాంతంబు నగుచు
దగుమహారణ్యమధ్యముజొచ్చి యచట, జిగిమించు నొకవధ్యశిలమీఁద నతని
నిలిపి మేతొడవులన్నియుదీసి యింక, దలఁపుము నీయిష్టదైవంబు నంచుఁ
బలికి ఖండింపనోపక కొంకుచున్న, తలవర్ల కాభూపతనయుండు పల్కె
వినుఁడన్నలార యివ్విధిఁ గొంక నేల, మనుజవల్లభుపంపు మఱలింపఁ దరమె
మీరు నాకును నేను మీకును దప్పి, నారముగాము...... దైనఁగాని
నళినగర్భుఁడు మున్ను నాలలాటమున, వలనుగా వ్రాసినవ్రాత యిట్లుండె
మీ రేమి సేతు రిమ్మెయి దైవఘటన, యీరీతినగుట కింకేల చింతింప
తలంపుము యిష్టదైవంబునంచు, బలికితి రహహా యిప్పగిది జంపింప
తల్లిదండ్రులెపూని తమిఁబంపునపుడు, చెల్లంబొ వారలఁ జింతింపనేల
ధర్మంబు ... ..., ధర్మదేవత నింక దలఁపనేమిటికి

యెల్లవిధంబుల నియ్యెడ నాకు, తల్లియు దండ్రియు ధర్మదేవతయు
దైవంబు గురుఁడు బాంధవుఁడు మిత్రుండు, కావ బ్రోవంగ........
యని విహాయసకేశు నఖిలలోకేశు, వినిహతకీనాశు వృజినవినాశు
గౌరీమనోనాథు గంగాసనాథు, సారయశస్సాధు సాధితాసాధు
యతిమనోబ్జవిహారు నహిరాజహారు, వితతమహోదారు విబుధమందారు
.........వాసు నిత్యవిలాసు, కలితగుణావాసు కరిచర్మవాసు
విమలధర్మనికాము వినమితకాము, సమదశత్రువిరాము జగదభిరాము
సదమలసల్లాపు చంద్రికలాపు, విదళితభవతాపు విదితప్రతాపు
కరధృతసారంగు కరుణాంతరంగు, సరససద్గుణసంగు జలధినిషంగు
ఘను మహాదేవు శంకరు భక్తసులభు, దనమదిలోనిల్పి తలఁపుచునుండె
నపు డారకులు కత్తు లనువొప్ప నూరి, కృపలేక.........
కరచరణంబులు ఖండించినవైవ, హరహర పరమేశ యంచు నతండు
బిగిచెడి కీలుదప్పిన పైఁడిబొమ్మ, పగిది దబ్బున నేలఁబడి సొమ్మఁగొనియె
తలవరు లతనిచందంబెల్ల నిలిచి, తెలిసిపోవుదమంచుఁ దివిరి.........
.........జేరి పొంచియున్నంతఁ, బదపడి యారాచపట్టి వేతెలిసి
కనువిచ్చి నలుగడల్ గనుఁగొని భీతి, పెనఁగొన డెందంబు పెల్లవియంగ
నెత్తురువరదలు నెమ్మెయి గ్రమ్మ, ...తెఱంగు చొప్పడఁజేయ
నిల బొమ్మరిలఁబడి యేడ్చుచు నొడలి, సలుపున నడలుచు జడిగొను తొరుగు
కన్నీరు సోనల కాల్వలై పారల, మన్ననవ్రాలి వేమఱుఁ బొరల్కొనుచు
దైవంబుదూరుచు తల్లడింపుచును, జీవంబు లూడంగ శివశివా యనుచు
సొమ్మవోవుచు దేరిచూచుచు దూరె, యుమ్మలింపుచుఁ దద్ద యుసురుసురనుచు
హా త్రాత హా మాత హా జగన్నేత, యే తెఱంగునవోర్తు నీయార్తి ననుచుఁ
దలవరులార వంతలకోర్వఁజాల, తలయు గొబ్బునవచ్చి తరగరే యనుచు
గారుబెబ్బులులార కడలేనిఘాక, విూరఁ బైకొని వేగ మ్రింగరేయనుచు
బహుయాతనల గాసిబడఁజాల నింక, గహనానలము తూరి కాల్చవేయనుచు
చిత్రాంగి హాయెంత చేసితే యనుచు, ధాత్రీశు డెంతనిర్దయుఁడయ్యె ననుచు
తరులార గిరులార తాపసులార, కరులార హరులార గంధర్వులార
నరులార సురలార నాగేంద్రులార, కరుణమీరఁగ ననుఁగావరే యనుచు
పెద్దబిడ్డనిమాట భీరువోవిడుట, కగపడెఁబో ఫలంబని యెన్నుకొనుచు
దండగంబున నేఱఁ దొలుబాముననుఁ, ఖండించినాడనో గాక యీఘోర

దురవస్థ నేడు చెందునె దీనికింకఁ. బరులనాడఁగ నేమిపనియనుకొంచు
మశకపిప్పిలికామాక్షికాక్రిములు, పిశితేచ్ఛఁబొదవిన బిట్టుగాసిలుచు
మృగఖగనివహముల్ మెలఁగెడి చదులు, దగిలియాలించి యంతయదిగుల్ గొనుచు
కరపదహీనుఁడై కడుబహుళార్తి, ధరగుందు సారంగధరుఁడును బోలె.
కరపదహీనుఁడై కడుబహుళార్తి, ధరగుందు సారంగధరున కవ్వేళ
ఘనతరవర్షాభ్రగర్జాగభీర, నినదమై యశరీరి నెమ్మి నిట్లనియె.
నృపపుత్రి యివ్విధ నేటికి వగవ, నిపుడు దొల్లిఁటిపాపమెల్ల భువితప్ప.
నేటికిదీరు తద్వృత్తాంతమెల్ల, తేటతెల్లంబుగఁ దెలిపెద వినుము
భువిని గోళాంబయను బురవరం బేలు, ధవళచంద్రుండను ధరణీతలేశుఁ
డనఘుఁ డాతనికి జయంత సుమంతు, లనెడు ప్రగ్గడలిద్ద రలరొందుచుండు
రందు సుమంతునం దఖిలభారంబుఁ, జెందించి పతి దయ సేయుచున్నంత
నోర్వలేక జయంతుఁ డొకనాఁడు మిగుల, దుర్వృత్తి నలసుమంతునిఁ జంపఁదలఁచి
భువనసుందరియను భూపతిభోగ, కువలయేక్షణ దాసిఁగూర్చి సుమంతు
పావలాభోగింప పట్టెమంచంబు, క్రేవ బెట్టించిన నృపతి యాలేమ
యింటికిఁజని పానుపెక్కి మోహంబు, దంటమాటలఁ గొంతతడవు గ్రీడించి
యొరగి తమ్ములమర్వినుమియంగఁ బోయి, దరినున్న పావలు తటుకునఁ జూచి
యరుదంది యివియేరివని యడుగుటయును, దరుణియంతయు భీతిఁ దలిమంబుడిగ్గి
నిలుచుండి యడుగుల నేలవ్రాయుచును, దలవంచుకొనియున్న ధరణిపుఁ డపుడె
కొలువున కరుదెంచి గొబ్బున పాదు, ... యంగనచటి
నెఱవాదులనుజూచి నెరవుఁగా మీఱ, లెతేఁగింపుఁ డీపావ లెవ్వరివనిన
తలలువంచుకొని యందఱు నూఱకొన్నఁ, దలవరియొకఁడు మంతనమున నత్తె
అంగెల్లఁదెలిపిన రవరవల్ నిగుడ, చెంగటి బుధులనీక్షించి యవ్విధము
తెలియఁజెప్పి విభుండు దీనికేశాస్తి, గలదన్న వారలు కడఁకతో నట్టి
ఖలుని నట్టువపిలోఁ గాళ్లుఁజేతులును, జెలసింపవగునంచుఁ జెప్పిన నటులె
చేయింపఁబనిచి యాచెలువను మాతఁ, ద్రోయించెనట సుమంతుని దలవరులు
కరచరణంబులు ఖండించినైన, నిరపరాధిని నన్ను నిర్దయ నిట్లు
దునిమింపఁజేసిన తులువ......., తునిమింపఁబడుగాక దొసఁగుల నడలి
యనుచు శాపంబీయ యతితరవ్యధల, మునిఁగి యాతఁడు ప్రాణముల వీడుకొనియె.
అలజయంతుఁడవు నీ వాసుమంతుండుఁ, దలఁప రాజమహేంద్రధరణీవల్లభుఁడు
కావున దొంటిదుష్కృతము మీవిప్ప, డీవిధంబున భుజియించితి వింకఁ

జెచ్చెర నీకును సిద్ధపదంబు, విచ్చలవిడి నబ్బు వెఱవకు మనుచుఁ
దెలిపి యప్పుడు ధర్మదేవత చనినఁ, దలఁపున నారాజతనయుఁ డొక్కింత
దిటమూనియుండె నత్తఱిఁ గెల్ల రాజ, భటులాలకించి లోపలుమరు వగచి
కటకట నృపుఁ డింతకట్టిడి యగుచు, మఱుమాయలాడియు మాటనుపట్టి
కల్లనిజంబులు కనుఁగొనలేక, బల్లిదుండగు కన్నపట్టిఁ ద్రుంపించె
భూమిలో రాజ్యవిభూతిమంతులకుఁ, గామాంధులకు వివేకం బెందుఁగలదె
యనియనుకొనుచు గ్రిచ్చరమహావన, మునకేఁగి యొకయూరమున నుండి రంత
వనభూమి నటువలెవనరు భూరమణ, తనయుని యార్తనాదం బాలకించి
దరినొక్క గిరిగుహాంతరమున యోగ, సరణిగ్రీడించు నిశ్చలతపోధనుఁడు
మీననాథుండను మేటిసిద్ధుండు, మానితకారుణ్యమానసుం డగుచు
నిప్పు డీనడురేయి నెవ్వండొ త్రోవఁ, దప్పిన ట్టడవిలోఁ దలకొనియేడ్చు
చున్నవాఁ డత్తఱిం గొయ్యాన తెలిసి, క్రిన్నన వత్తనుగాకని తలఁచి
పనిచి కెంజిగిసోగ............, దినునుమిఱుఁగఁ దద్ద డిండుగాఁజుట్టి
వింగినాదపుకొమ్ము...లాంతంబు, కెంగేల దొరపులు గిరిగొ......
పలువన్నియల యోగపట్టంబు దాల్చి, మొలను బెబ్బులితోలు మురువుఁగాఁగట్టి
మేలిక్రొంజెలిబూది మేననలంది, లీల రుద్రాక్షమాలిక లెదనించి
పాదులయొడ్డాణంబు పొసఁగబిగించి, గడితంపు వెలిపట్టుకంథ పైఁగప్పి
వెడఁదలై కనుపట్టు వీనుల మంచి, కడిఁదిజాబిలిరాలకామాక్షులునిచి
చెలువంపుకకపాల చేతధరించి, గిలుకుపావ ... ...
యరుదెంచి రక్తసిక్తాంగుఁడై నేల, శిరమూనుకొని బిట్టుచెట్టల నలిఁగి
తునిగిన కాళ్లు చేతులుగల రాజ, తనయుని నీక్షించి తద్దయు వగచి
చెల్లరే తొగలనెచ్చెలికాని మేన, ... గమున వీరు
నతినుకుమారు నిట్లనుకంప లేక, వెతఁబెట్టి రెవరొ యివ్విధపాతకమున
కొడిఁగట్టుకొని యంచు నొయ్యన వాని, కడకు దగ్గఱఁబోయి కరుణతోఁ బలికె
న ... ..., గహనోర్వి...దుఃఖితులఁ గుందెదవు
నీకిట్టిదుర్దశ నేడేల కలిగె, ప్రాకటంబుగ వేఱుపఱపు మటన్న
తలయెత్తి వాల్గనుతామరల్ విచ్చి, నలుదిక్కులుం జూచి నరనాథసుతుఁడు
తనమ్రోలఁ గనుపట్టు తాపసప్రవరు, ఘనతేజుఁ జంద్రశేఖరనిభమూర్తిఁ
బెన్నిధానముఁగన్న పేదయువోలె, కన్నులపండువుగాఁ బొడఁగనియె.
అయ్య నీవెవ్వ రిట్లనుకంపమెరయ, నెయ్యంబుతో మ్రోలనిలిచి వీనులకు

చల్లని నవసుధాసారంబు చిలుక, మెల్లనిమాటల మేలౌకుమార
నూరార్పఁబూనితి......నన్ బ్రోవ, ...చాపుడవో
సిద్ధంబుగా భూపసిద్ధుండ వైన, సిద్ధుఁడవో నాకుఁజెప్పుము తండ్రి
నినుఁజూచినపుడె పూనినచెట్టలెల్లఁ, బోను ... ...
పుడమి ... ..., కడలేని యిటువంటికస్తి రాఁద గుసె
నరలోకమందార నాతెఱంగెల్లఁ, బరికించి వినుడగ ... ...
ననఘాత్మ రాజరాజను రాజవరుని, తనయుఁడ సారంగధరుఁడనువాఁడ
పినతల్లియింటికి ప్రేమతోఁ జనిన, వనిత కామార్తయైవచ్చి తన్నదియు
మనుచు దగ్గన గాదనుచుఁ గప్పించు, కొనివచ్చుటయు నింతి కొఱకొఱతో డ
తనతప్పు నామీఁద దవిలించి చెప్పి, కినుకపుట్టించిన గెరలి పిసాళి
నన్ను శ్రేఁడిటులోజమాలి కోయింప, ...
కరములరవములు కరము సంతాప, కరములై తీపెత్తి కారెయంబెనుప
నతితరవ్య ... ... నిలువ, ధృతిచాలదింక నుద్దీప్తకారుణ్య
వీక్షణంబె ... ... యోగి రాజరాజేంద్ర
కాకున్న ... కాయనష్టముగఁ, జేకొని యొకమందు చెప్పవే యనుచు
తనమొండిచేతులు దలమీఁదఁజేర్చి, కొని నమస్కృతు లొసంగుటయు...
నాఘను ... ...
హాగురుదేవ... ... ..., భోగి కియ్యాపదల్ బొదవునేయంచుఁ
గటకటనొంది డగ్గరి మేను నిమిరి, పటుమతి నారాచపట్టి నీక్షించి
వత్సనిమదినింక ... వత్సలుచార్వ ...
చావెందు కోటీరు పణిరాజహారు, కైలాసనిలయు శంకరు మహాదేవు
సకలలోకారాధ్యు శరణంబు నొంది, య ... ...
చేకుఱుఁ దొల్లి చేసినపాతకంబుఁ, జేకొని మెసవక చెల్ల దెవ్వరికి
నని యూరడిలఁబల్కి యాతని నెత్తు, కొని చని కల్పా ...
పరిమళమిళిత ... ..., పరిపాణసంభ్రమభ్రమరిదభ్రమర
విభ్రమభ్రమరికావిసరనిరంత, రభ్రాజమానవిరావసంకులము
జలజనాళాహ ... ..., కలనా ... ...
మధురస్వరోజ్జృంభమాణ నినాద, బధిరీకృతాఖిలప్రాణిజాలకము
ప్రియవియోగోద్భవాభీలదురంత, భయశోకు ... ...
మా ... ..., దీనవచోవృతదిక్తటంతరము

కేళీసమాసక్తి కిన్నర త్రిదశ, బాలాకుచాలిప్త భద్రి
...ర్దమాంకితదేవ్యగంధస ..., నిర్దోషవినిర్మలనీరపూరితము
మకరకచ్ఛపశింశుమారకుళీర, శకులనక్రగ్రాహశాలూరముఖ్య
యాదఃకదంబవిహారసంఘట్ట, నోదితసాంద్రతరోర్మి ...
మందగంధానిలమాలికోద్ధూత, సందీప్తశీకరాసారప్రసార
జాతితపరిషేచితాత్యంతమృదుల, శీతలసముపేతసికతాతలంబు
...నొక్కకొలను డాయఁగ జేరి యందు, దగవాని మేని రక్తంబెల్లఁ గడగి
నీరార్చి కడుపార నీరుద్రావించి, కూరిమిఁ దానుండుగుహాలోను జేర్చి
... ..., యున్న పాలాకలియుడుగ ద్రావించి
కరపదసంసిద్ధిఁ గావించుకొఱకు, సారది పై మదిదలంచుచునుండె నంత
... ..., రిక్కలు గనుమాసె రేయెండవాసె
తూరుపు ... తొగఱేఁడు జారె, జారులు వడిబారె జలజము...
శోగ ... ..., మొగిఁ దేట్లు కొలఁకులమ్రోగె నత్తరిన
ముగురువేల్పులయిక్క మొక్కులఱేఁడు, పగలింటిదొర శతబాబాలజోడు
జగముల... ... ..., మగువమేల్ తొగలేమమున్నబాధ
మిన్నుమానికము ప్రామినుకులపెట్టె, వెన్నునివలకన్ను వేడివెలుంగు
పుడమివేల్పులనిచ్చ పూజలమెచ్చు పొడపుగుబ్బలిమీఁద పొడచూపెనంత

... ...

... ... నటుమటనగుచుఁ గొల్వై యున్న భూమి
తలవరు బొడఁగాంచి తలవరుల్ దండ, ములుబెట్టి తోడవులు ముందఱఁబెట్టి
యాకాశ ... ...

... ... కొడుకుబోకడబెట్టుకొంటివటంచు
మిడికిన నతఁడు పబ్బినయార్తితోడ, పుడమి దిగ్గనవ్రాలి పొగ ...

... ...

పెగ్గడలఁ జుట్టల పెద్దల బుధులఁ, దగువారిఁ గొనుచు నంతఃపురి కరిగి
యలుకతో బెదరించి యా... ... ...
గ్రిన్నన చిత్రాంగి రావించి యోసి, చెనఁటి కాన నీచెడుజాడ లుడిగి
కలచందమెల్ల నిక్కంబుగ ... ...
వలన నంతయుఁ దలవరు లాలకించి, తెలిపిరిప్పుడు మాకు తేటతెల్లమిగ
నకట పాతకురాల యాత్మనీ ... ...

పరికింపనేరక పలువవైన వంశ, కరుఁడగు కొడుకుఁ బోకడఁబెట్టుకొంటి
నంచు బిట్టవలించియాడిన బిగువు,... ... ...

... ... రవ్వలమారి యారాజున కనియె,
ఓనెత్తురాజ నీయురవుఁబట్టాపు, దేవిమాయ యొకింత తెలియంగ...

... ... యలుకతోఁ బెద్దలనందఱఁ గూర్చి
ననుదూఱఁజేయ డెందమున దలంచి, పనిపూని యదలించిపలికెద నహహా
వినువినుమద్దేవివిరసం...

... ... చనవున...
కులగూడకట్టి టక్కులుపన్ని యిట్టు, పరికించెగాక యేపట్టున నిట్టి

... ... డబ్బిన నిటువలె డబ్బంగవలయు
నడవిలోఁ దలవరులందఱు వినఁగ, నడలొంద వాక్రుచ్చెనట యశరీరి
యక్కడఁబల్కిన నయ్యభ్రవాణి, ...

ననిపూని పల్కెచో నాకాశవాణి
జనులాలకించి యాశ్చర్యంబు నొందఁ, బలికె నిట్లని మహీపాల యిక్ష్వాకు
తలఁపున నిన్న , వలనుగా నతఁడు పార్వములకై యిగ్గ
యాళిలోనగరు పిన్నమ్మ యటంచు, జాలనమ్మికతో

, రమణమనోజ ఘోరవ్యథఁ జిక్కి
బలిమిఁగైకొనిన నొప్పక యాతఁడిట్టి, కొల నాకు దవిలింప...

... ...

తనతప్పు వానిపై దవిలించి వాడి, కొనగోళ్ల తన గబ్బిగుబ్బలువ్రచ్చు
కొని నీకుఁజెప్పిన గొదుగకపట్టి,
బలికి మిన్నకయున్న పార్థివేశ్వరుఁడు, తలకొనియేడ్పుచు ధరణిమూర్ఛిల్లి
తెలివొంది కన్నులుదెఱచి కట్టెదుట,
నెయివేడి నిలుచున్న చిత్రాంగినలుక, దయివారనీక్షించి తరమి యిట్లనెను.
ఓసిపాతకురాల మోడకయిట్లు,

యామునను పొంగి యకట సద్ధర్మ
పరుఁడైన కొమరుని బాములఁబెట్టి, కరచరణంబులు ఖండింపఁజేసి
కులదీపకుండైన కొమరుని మరుని, గెలుచురూపసిని మిఱ్ఱింగితివిఁక నిన్ను
జూడనొల్లనటంచు నుఱుక్కకవాని,

... ...

ముద్దులకొడుకును ఇద్దంపురాణి, నిద్దతిం బాసి తేఁ డింకేమి జెప్ప
గొదలేనివంతలఁ గుందుచు సొమ్మ,
బలవరింపుచు విధిం బదరిదూరుచును
బెదరిపలుకుచు డస్సి పెంపెల్లఁ దూలి,
వినయవిద్యాతంత్రి వెరవొప్పఁబలికె
ధరణీశ యీరీతి ధైర్యంబు వదలి,
గడచినపని కింతగాసిఁ బొందుచును, గొడవలనూరకె కుంద నేమిటికి
యింతికై సుతు వధియింపరాదనుచు, యెంతచెప్పినగాని యెఱుఁగ
చెయ్యంగ గలవని చెప్పమా తెలియ
పురహరువరమున బొడమినవాఁడు, సరసగుణాఢ్యుఁ డా సారంగధరుఁడు
మహిలోన నీవంటిమంత్రిలు గలరె
నీబుద్ధిమును విననేరక జేల, నై బన్నిమొందితి నపకీర్తిఁ బడితి
వసుధపై నతఁడు నీవాక్యపద్ధతుల,
మసలకకొనితెచ్చి మందుమంత్రముల, వెస బాగుచేయించి విశ్వవిశ్వంభ
రాతలంబునకెల్ల రాయనిగాఁగ,
నని పురోహితబాంధవామాత్యభృత్య,
దగిలియే తెంచె నాత్మజుఁ డున్నవనికి
యే తెంచి రుధిరసమీపమై భూత,
బాయక తునియలై పడియున్న కరప
దములు వీక్షించి నందనుఁడు లేకున్న, నమితశోకాకులస్వాంతుఁడై నేల
గొడవలనడలుచు కొడుకుబల్ నొప్పి
నెందుదూరెను చూడరేయంచు లేచి, క్రిందుగా వనమెల్లఁ గలయదిమ్మరు
వంతల పొంతల వల్లినికేత,
సందుల గొందుల జనుచుమహీజ, బృందంబుమాటున నెనసిరోయుచును
కరులార యక్షకిన్నరులార రత్న, ధరులార బిల్ల
శాకరులార పుష్ప, తరులార తోడుమెకములార చెంచ
తలులార పాపతొయ్యలులార మూని, కులులార మాద్య
కానరే మాపుత్రు కమనీయగాత్రు
దీనజనాధీను దివిజోపమాను
గనరె మా సుకుమారు ఘనసుకుమారు. కనదమలాకాయ కమలాకుమారు

నని విలపించుచు నసురసుకనుచు
గందమారమ్మ మాకందమా యింత
జాలమా గంధ మార్జాలమా నీకు
బదమాకుమారు షట్పదమా యటంచు,
నెడపక తనువున నేరులై పొరల
వనరుహారుచిరాస్య వనరుహాయనుచు, దనకు హా యింక నెద్ది తనకుహా యనుచు
బెదరుఁ గన్నులుమూయు పెదవులు
దలయూచు బెగ్గిలి దైనంబుదూరు, బలుమారు నఱచేయి ఫాలంబుఁ జేర్చు
హా రాజకులదీప యలఘుప్రతాప, ధీరసల్లాప భువనాతీత
జాతరూపాంబర జాతరూప
నయ్యయో చితాగ్నిఁగియను పెనుసతి, కియ్యెడ నిను బలియిడితిఁ బో తండ్రి
యని మది నింతింతయనరాని వంత,
ధరణిపైఁ బొరలాడు తనముద్దుకొడుకు
కరపదఖండముల్ కరము వేదనల, శిరమున నక్కున జేరుచుకొనుచు
నుడియించుదాక నెమ్మది నూరకుండి
కొదిగి తా మిన్నకయుండిన నేమి,
తపయాక నిను మున్నదరిగించి రాజు,
మఱియు నత్త్రిరాజు మానని వెతల, నుఱియతనంబేప మొరలుచునుండి

కన్నులు చల్లఁగాఁ గనుఁగొనలేక, పన్నుగా నడవులపాలు గావించి
గడలేని శోకాబ్ధి గడచుట యెట్లు
హాళిమై నిన్ను గయాళియైనట్టి,
సయ్యైన నెంబైనఁ జనుమని పొగిలు
వెలులగొట్టింపక వేఱేడి నగుచు,
నీవులేకున్న యీనిఖిలరాజ్యంబు, జీవనంబును రాచచిన్నె లేమిటికి
నని దుఃఖమెడలింప నలవిగాకున్న,
బలుబోతుమదమున బడఁబోవుమను
నోహో మహీనాథ యోరిమిలేక

జేకొదవయు లేక యెలమి మత్స్యేందు,

గరపదసిద్ధియుఁ గాయసిద్ధియును, దొరకించుకొని యాసురుం డింత
నగరిపు నిభుఁడనై నగరిపాలించు

అట మీననాథమహాసిద్ధవరుఁడు, పటుమతి నలరాచపట్టిఁ జేపట్టి
పాలించి యొకమంచెపైనుంచి
హాళిఁబొందుచునుండి యంతట నతని
కరుఁడైన తనసముద్యత్ప్రభావము
సమపేతుఁగావించి సదమలహృదయుఁ,
మఱియుఁ బెక్కగు మణిమంత్రౌషధంబు
కూరిమినరయుచు కొన్నివాసరము

గనుఁగొని వత్స నిస్తాఁచినవారి,
మనుజేంద్రుఁ డమ్మహామహునకు నెదుర
సంతోషబాష్పముల్ జలజలదొరుగ
నక్కునఁజేర్చి మేనంతయు నిమిరి,
నక్కట తనయని న్నరమర దలఁచి, టక్కరినై యుక్కడంపఁ జేయుటకు
నాపుణ్యమున మీననా , ప్రాపయి నిన్ను జేపట్టి రక్షించె
నాతప్పలెన్నక నాముద్దుపట్టి, నీతల్లికై యిందునిలిచి నన్మనుపు
తనయునిగని నేలఁ దడయక ప్రాలి
గుప్పున బెలివొంది కొమరునిఁ బొదవి, చుప్పిరిగొను మోహమున బొక్కుచున్న
దనుఁగుబిడ్డనికి నెయ్యమున నిట్లనియె
తనయుఁడ నిన్ను పీతనయుఁడ నగుచు, దునిమించినట్టి మత్తుని నన్ను మిగుల
నినుఁబాసి వర్తింపనేర నీవెంబ
డి నెవత్తునంచు నంటిన ప్రేమ వేడు, కొనుచున్న జనకుఁ గన్గొని
ధీరమని ఖలులు వర్తింతురుగాక

నాకె బుద్బుదములవంటి దేహంబు,
ప్రాణి కర్మానురూపంబున నఖిల, యోనులఁ బ్రభవింపుచుండునవం
సానెకు మునింగి వేసారుచు నరక
యాషణత్రయముల నెడపక తగిలి, భీషణాంతశ్శత్రుబృందంబుఁ గూడి

విదితతత్వజ్ఞాన విద్యావిశేష,
సరసలీలాతిరాజదాక్షిజకీర
పోతమాభీలబర్బ్బర భూజాత,
ధార్మికమాలావిహారోజ్జృంభమాణ,
దుత్తారముల కాసతోఁ జేరుకొనునె
దేవులతోఁగూడి దివిజేంద్రుఁ బోలి, భూవలయంబెల్లఁ బోషించుచునుండు
మని యూరడిలఁబలికి, యాతని సెలవుఁ, గొని మీననాథుతోఁగూడి యథేచ్ఛ
జనులెల్ల నెలమి రాజ్యంబేలుచుండె
సారంగధరుఁడును జౌరంగియనెడు, పేరువహించి సంప్రీతి
బద్ధుఁడై సుఖలీల బ్రిచరింపుచుండె.
అని యిట్లు శాలివాహనశకాబ్దంబు,
లగు సౌమ్యనామసంవత్సరమున, దగ మాఘబహుళసప్తమియును దివిజ
గురువాసరమునకు గూడదలె నీభక్తి,
శంభునిపేర దాక్షాయణీమాన, సాంభోజతరుణమార్తాండునిపేర
శివునిపేర శశాంకశేఖరుపేర,
నకలంకకీర్తివిహారునిపేర, సకలవేదాండపిచండునిపేర
దీనజనావనదీక్షావిధాన, మానితకరుణాసముద్రునిపేర
పరమాత్ముపేర తాపసజనస్తుత్య, చరితునిపేర విశ్వప్రభుపేర
బుధజనాహ్లాదకాద్భుతమహాపుణ్య,
మహితుఁ డంచిత కూచిమంచివంశాబ్ధి,
తనయుండు తిమ్మసత్కవి రచియించె,

. . . .

సంపూర్ణము.

అముద్రితాంధ్ర గ్రంథ సర్వస్వము

శ్రీః

సంపాదకులు,

కావ్యనిధి, శ్రీ చెలికాని లచ్చారావుగారు.

1	జాహ్నవీమాహాత్మ్యము (ఏనుఁగు లక్ష్మణకవి)		0	10	0
2	సీమంతినీకళ్యాణము (పెనుమళ్ల సోమన్నకవి)		0	10	0
3	విజయనందనవిలాసము (మంగళగిరి ఆనందకవి)		0	10	0
4	వాల్మీకిచరిత్రము (రఘునాథభూపాలుఁడు)		0	8	0
5	రంగనాథరామాయణము (కాచభూపతి, విఠ్ఠలరాజు)		1	0	0
	శ్రీరంగమాహాత్మ్యము (కట్టా వరదరాజేంద్రకవి)		1	8	0
7	సారంగధరచరిత్రము (కూచిమంచి తిమ్మకవి)		0	12	0
8	చిత్రాడవేంకటేశ్వరశతకము (సంస్కృతము)		0	2	0
9	శ్రీమదనగోపాలశతకము	ఇవి నీతిబోధకములగు శతకములు.	0	2	0
10	మహిజామనోహరశతకము		0	2	0
11	వేంకటాచలనిలయశతకము		0	1	0
12	నమశ్శివాయశతకము		0	1	0

అముద్రితాంధ్ర గ్రంథసర్వస్వము,

చిత్రాడ;

పిఠాపురంపోష్టు, గోదావరిజిల్లా.

శ్రీ రామవిలాసగ్రంథమాలిక.

— నవలలు —

1 ప్రభాతము	1	0	0	10 రత్నపురి	0	2	0
2 వినోదిని 1 వ భా.	0	12	0	11 మాయ	0	6	0
3 వినోదిని 2 వ భా.	0	12	0	12 చాందసుల్తాన	0	10	0
4 ప్రేమలత	0	8	0	13 చినరంగరావు	0	6	0
5 పరుసవేది	0	8	0	14 హూణచరిత్రము 1 భా	0	8	0
6 మయసభ	0	10	0	15 పాణిగ్రహణము	0	1	0
7 అపూర్వప్రతిభ	0	10	0	16 సహృదయ	0	4	0
8 కాంచనమాల	0	3	0	17 తారాజీవితము	1	0	0
9 రోహిణి	0	2	0	18 దోమాడయుద్ధము	0	12	0

— ఇతర గ్రంథములు —

19 బద్దెనీతులు			0	4	0
20 స్త్రీనీతిపద్యరత్నావళి	...	...	0	4	0
21 రాయలరాజనీతి	...	...	0	4	0
22 విరోహామహాసంగ్రామము	...	...	0	2	0
23 తురంగము	...	...	0	1	0
24 గోషా	...	...	0	8	0
25 మల్లెమొగ్గ	...	...	0	1	0
26 ఓటరులకర్తవ్యము	...	...	0	2	0
27 విద్యావంతుని ధర్మములు	...	...	0	2	0
28 సంక్రాంతిపంచిక (ఆంధ్రగ్రంథాలయ వార్షికోత్సవములు.)			1	0	0
29 ఆంధ్రపరిశోధక మహామండలిచరిత్ర & ముద్రితాముద్రితగ్రంథముల పట్టిక	...	...	0	8	0
30 హితవాది (విమర్శనము)	...	...	0	0	6
31 సంగీతవ్యాసములు	...	...	0	4	0
32 భగవద్గీతామృతబిందువు	...	...	0	4	0
33 చమత్కారరత్నావళి	...	...	0	4	0

వలయువారు— కార్యదర్శి:— శ్రీ రామవిలాసగ్రంథమాల,

చిత్రాడ, పిఠాపురంపోస్టు, గోదావరిజిల్లా.